

16వ పేజీలో...

## గ్రూప్I పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్ ప్రియాంక అలా


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 08, జూన్ 2024 16 పేజీలు


## పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న

# ఘన విజయం





**18,500 ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థిపై తీన్మార్ మల్లన్న విజయకేతనం**

**49 మంది అభ్యర్థుల ఎలిమినేషన్**

**రెండవ ప్రాధాన్యతలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ**

**అంతిమంగా కాంగ్రెస్ విజయం**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నల్లగొండలోని దుప్పలపల్లి గిడ్డంగులు మూడవరోజు కొనసాగింది. మొదటి ప్రాధాన్యతా ఓట్లలో ఫలితం తేలకపోవడంతో రెండో ప్రాధాన్యతా ఓట్లను లెక్కించారు. ఇందులో భాగంగా ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగింది. కాగా 48 మంది ఎలిమినేట్ అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మధ్య నువ్వా నేనా అన్నట్టు పోటీ వచ్చింది. గత మూడు రోజుల నుండి ఉత్కంఠ భరితపోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయకేతనం ఎగురవేశారు. తీన్మార్ మల్లన్న విజయానికి అవసరమైన కోటా రాకపోవడంతో 49వ ఎనిమినేషన్ లో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఓట్ల లెక్కింపులో రెండవ ప్రాధాన్యత ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 18,500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

2 లో..

## రాజీమార్గ సమాజంలో శాంతి సామరస్యాలను పెంచాలి

16లో...

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజ గోపాల్






# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి..)






రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఇప్పటివరకూ 48 మంది అభ్యర్థులను ఎలిమినేట్ చేశారు. 48 మంది అభ్యర్థుల్లో కాంగ్రెస్, భారాస అభ్యర్థులకు పోటాపోటీగా ఓట్లు షేర్ అవుతున్నాయి. భాజపా అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఎలిమినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కాంగ్రెస్ (తీన్మార్ మల్లన్న)కు 1,23,709, భారాస (రాకేశ్ రెడ్డి)కు 1,04,846 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం తీన్మార్ మల్లన్న 19వేల ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. భాజపా, స్వతంత్ర అభ్యర్థి అశోక్ ఎలిమినేషన్ తర్వాత కూడా మల్లన్న ఆధిక్యంలో ఉండటంతో గెలుపు ఖాయమనే అంచనాలు ఊపందుకున్నాయి.

1,55,095 కోటా విజేతను నిర్ణయించేందుకు రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును గురువారం రాత్రి ప్రారంభించిన సంగతి తెలిసిందే. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఒక్కరొక్కరుగా ఎలిమినేషన్ అవుతూ వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటాపోటీ కొనసాగింది. కౌంటింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా కలెక్టర్ దాసరి హరిచందన అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆర్ఓపై చేసిన ఆరోపణల నేపథ్యంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో మరింత జాగ్రత్త పడ్డారు. 52 మంది అభ్యర్థులు పోటీ చేసిన సంగతి తెలిసిందే. 42 మంది అభ్యర్థులను ఎలిమినేషన్ చేసినప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 896 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి 598 ఓట్లు, బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి 399 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 218 ఓట్లు వచ్చాయి. 42 మంది ఎలిమినేషన్ అయినప్పుడు తీన్మార్ మల్లన్న 18,863 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. అప్పుడు మల్లన్న గెలుపు కోట 31,386 ఓట్లుగా నిర్ణయించుకున్నారు. 47 మంది ఎలిమినేషన్ అయిన తర్వాత రెండవ ప్రాధాన్యతలో కాంగ్రెస్‌కు 1489 ఓట్లు, బీఆర్ఎస్‌కు 848 ఓట్లు, బీజేపీకి 385 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 599 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 19,375 ఓట్ల మెజార్టీ లభించింది. మొత్తం ఓట్లు కాంగ్రెస్‌కు 1,24,899, బీఆర్ఎస్‌కు 1,05,524 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 43,956 ఓట్లు రాగా స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 30,461 ఓట్లు వచ్చాయి. రాత్రి 9 గంటల వరకు 47 మందిని ఎలిమినేషన్ చేయగా తీన్మార్ మల్లన్న 19,375 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. గెలుపు కోట చేరుకునేంతవరకు ఓట్ల లెక్కింపు చేయనున్నారు. మల్లన్న గెలుపు లాంఛనం అంటున్నారు. దాదాపు తీన్మార్ గెలుపు ఖాయం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలకు సిద్ధమయ్యారు. తీన్మార్ మల్లన్న గెలుపు లాంఛనం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

# చేప ప్రసాదం వల్ల ఆస్తమా నయం కాదు

**- వెంటనే ఈ కార్యక్రమాన్ని నిలిపివేయాలి**



**కొత్తగూడెం టౌన్, జూన్ 7 - (ప్రభాతవార్త):** మృగశిర కార్తె సందర్భంగా శనివారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బత్తిన సోదరులు వేస్తున్న చేప ప్రసాదం పేరుతతో ఆస్తమా (ఉబ్బసం) వ్యాధి నయం చేస్తామని ఇస్తున్న ప్రసాదంలో ఎటువంటి శాస్త్రీయత లేదని, దీనిని నమ్మి ప్రజలు మోసపోవద్దని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నేషనల్ కో ఆర్డినేటర్ చార్వాక అన్నారు. ప్రతీ సంవత్సరం మృగశిర కార్తె రోజున బత్తిన సోదరులు కొర్రమీను చేప పిల్ల నోట్‌లో చేప ప్రసాదం పేరుతో ఆస్తమాను తగ్గిస్తామని చేప పిల్లలను మింగించడం ద్వారా ఆస్తమా తగ్గిపోతుందని, ప్రజలను నమ్మించి శాఖాహారం భుజించే వారి అయితే బెల్లంలో పసర మందును పెట్టి వచ్చిన రోగి నోట్‌లో నేరుగా వేయడం తద్వారా తగ్గుతుందని నమ్మించి కొన్ని సంవత్సరాలుగా మోసం చేస్తూ వస్తున్నారని, అన్నారు. గతంలో ఆస్తమాను తగ్గిస్తామని చేప మందు పేరుతో పంపిణీ చేయగా రాష్ట్రంలోని నాసినతక హేతువాత సంఘాలు హైకోర్టులో కేసు వేయగా తాము ఆస్తమాకు మందు వేయడం లేదని కేవలం చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నామని, ఇది ఒక మతపరమైన ఆచారంగా తరతరాలుగా ఈ విధంగా చేస్తున్నామని బత్తిన సోదరులు హైకోర్టులో వివరించారు. అప్పటి నుంచి చేప మందును కాస్తా చేప ప్రసాదం పేరుతో పంపిణీ చేస్తున్నారు. బత్తిన సోదరుల ట్రస్టుకు కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కేటాయించడం అంతేకాకుండా ప్రతీ సంవత్సరం మృగశిర కారెంత రోజున బత్తిని సోదరులు పంపినీ చేస్తున్న చేప ప్రసాదం ప్రభుత్వమే పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి కొర్రమీను చేప పిల్లల్ని సమకూరిన వందలాది మంది పోలీసు బందోబస్తును కేటాయించి ఈ కార్యక్రమం అంతా ఒక ప్రభుత్వ లాంఛనంగా నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత నూతన ప్రభుత్వం వెంటనే బత్తిని సోదరులు పంపిణీ చేస్తున్న చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేయాలని, ఒకే వ్యక్తి వరుసగా అందరికి నోట్లో చేప వేలు పెట్టి చేప పిల్లలు వేయడం వల్ల ఒకరి నుంచి ఇంకొకరికి ఇన్ఫెక్షన్ తొందరగా వ్యాపినత చెందే అవకాశం ఉందని అన్నారు.

# బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

-బడిబాటను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ అశోక్

**కోదాడ (ప్రభాతవార్త):**



విద్యార్థుల నమోదే లక్ష్యంగా బడిబాటలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురంలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల నమోదును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కలిపించాలన్నారు. రోజువారీగా విద్యార్థుల నమోదు వివరాలను మండల విద్యాధికారి ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపాలన్నారు. బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలు బడిబాట నమోదులో సహకారం అందించాలన్నారు. పాఠశాలలు పున: ప్రారంభమయ్యే నాటికి అమ్మ ఆదర్శ కమిటీల పనులు పూర్తి చేయాలన్నారు. పాఠ్య పుస్తకాలు విద్యార్థుల దుస్తులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భానుమతి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

**నడిగూడెం,జూన్07,(ప్రభాతవార్త) :**




బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెం, రత్నవరం, చెన్నకేశవాపురం, సిరిపురం తదితర గ్రామాలలో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బడిబాట ఫ్లెక్సీని చేతపట్టుకుని విద్యార్థుల ఇండ్లకు వెళ్ళారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని, విద్యార్థులు, తల్లి దండ్రులను కోరారు. పాఠశాలల్లో చేరే విద్యార్థుల వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేశారు. రత్నవరం గ్రామంలో రాము, వెన్నెల దంపతుల కుమార్తెను పాఠశాలలో చేర్పుకున్నారు. అదేవిధంగా చెన్నకేశవాపురం గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసేందుకు విద్యార్థులు పాఠశాలల్లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చందులాల్, రాజు, శంకర్, నందిగామ రామారావు, శోభారాణి, స్వరూప, మేకలనాగరాజు, భాగ్యమ్మ, సైదమ్మ, నాగులు, ఉపేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాపై ఇంటింటి సర్వే

**నడిగూడెం,జూన్07,(ప్రభాతవార్త) :**

గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ నీరు ఇంటింటికి సరఫరా జరుగుతుందా ... అనే విషయమై సర్వే చేపట్టారు. పలు కారణాలతో మిషన్ భగీరథ నీరు ఇండ్లకు సక్రమంగా సరఫరా కావడం లేదు. ఈ వేసవిలో ప్రజలు కొంతమేరకు త్రాగునీటి సమస్యను ఎదుర్కొన్నారు. మిషన్ భగీరథ ట్యాంకులు నిండకపోవడం, పైపులైన్‌లు లీక్ అవ్వడం నిర్వహణ లోపం కారణంగా నీరు సక్రమంగా సరఫరా కాలేదు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నీటి సరఫరాపై ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు కూడా ఈ సర్వేలో పాల్గొంటున్నారు. పది రోజుల్లో సర్వే పూర్తి గావించి వివరాలను యాప్‌లో పొందుపరచాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులు, సర్వేపై చర్యలు చేపట్టారు. తప్పుడు వివరాలు నమోదు చేయకుండా వాస్తవ వివరాలను తెలపాలని అధికారులు ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్వే కొనసాగుతుంది. ఇంటింటికి వెళ్ళి రోజు నీరు సరఫరా అవుతుందా .. ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నాయి. తదితర అంశాలను సర్వేలో అధికారులు ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా సక్రమ సరఫరాపై అధికారులు దృష్టి సారించి సర్వే చేపట్టారు.

# క్రికెట్ కిట్ వితరణ

**అనంతగిరి (ప్రభాతవార్త):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 4వ తేదీన వెలువడిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ గెలుపొంది, ప్రభుత్వాన్ని నెలకొల్పుతున్న సందర్భంగా మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో క్రికెట్ యూత్ సభ్యులకు అదే గ్రామానికి చెందిన టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు గింజుపల్లి జగన్ క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యూత్ సభ్యులు గింజుపల్లి జగన్ ప్రత్యేకంగా సన్మానించారు.



# తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల హర్షం

**మునగాల (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేసిన పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తీన్మార్ మల్లన్న నిరంతరం కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరావు, ఎలక నరేందర్ రెడ్డి, ఉప్పుల జానకి రెడ్డి, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, వీరబాబు పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి**

మరిపెడ,జూన్7,(ప్రభాతవార్త)



వర్షాకాలం సమీపిస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. శుక్రవారం మున్సి పాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జెండాలతండాకు చెందిన భూక్య రెడ్యానాయక్ పాముకాటుకు గురికావడంతో శస్త్రచికిత్స చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పాముల బెడదలు ఎక్కువగా ఉంటాయని రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. జూన్, జూలై మాసాల్లో పాములు తమ ఆవాసాలు, బోర్యాల నుండి బయటకు ఆహారం కొరకు పొలంగట్ల పొదల వెంట సంచరిస్తుం టాయన్నారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లైతే వాటి బారి నుండి తమ ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు దరిచేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. మనం ఉండే ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిలిచిన చోట బ్లీచింగ్ పౌడర్‌గాని, ఆయిల్ బాల్స్‌గాని వేయాలన్నారు. భోజనం చేసే ముందు కాళ్ళ చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. ఆయన వెంట వైద్యసిబ్బంది ఉన్నారు.

## ఇమామ్‌శావలి దర్గాలో పూజలు

మహబూబాబాద్,జూన్6,(ప్రభాతవార్త)




మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ విజయం నమోదు చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి హరుణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈదులపూసపల్లి ఇమామ్ శావలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నియోజకవర్గంలో వెనుకబడిన మైనార్టీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి షేక్ అన్వర్‌పాషా, హైమత్‌ఖాన్, అమీర్, సుభాహాన్, ఇమ్రాన్, పాపుల్, మోయిన్, ముబీన్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ బయ్యారం నూతన కమిటీ ఎన్నిక

బయ్యారం,జూన్7,(ప్రభాతవార్త)



బయ్యారం నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి పాత కమిటీని రద్దు చేశారు. కమిటీ నూతన అధ్యక్షునిగా సంకపల్లి సుమన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రచ్చ చంద్రమౌళి, ఉపాధ్యక్షునిగా వెంకట్రావ్, సహాయ కార్యదర్శిగా ఎస్.కె జిలాని, కోశాధికారిగా ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులుగా వల్లెపల్లి కపిల్‌కుమార్, దొంతు నర్సయ్య, వినయ్, కేస మునేందర్, మంగు, కార్యవర్గ సభ్యులుగా నీలారపు సంపత్, మండ నవీన్, రావుల సందీప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ రెండవసారిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల జర్నలిస్టుల సమస్యలను ఐక్యంగా పరిష్కరించుకోవాలన్నారు. మండలంలో జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇల్లు, ప్రెస్‌క్లబ్ కార్యాలయ ఏర్పాటుకు ఐక్య పోరాటాలు నిర్వహించి హక్కుల కోసం శక్తివంచన లేకుండా సమిష్టిగా కృషిచేయాలని కోరారు.

## వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నర్సంపేట, జూన్ 7, (ప్రభాతవార్త)



పట్టణంలోని వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డా. పొనుగోటి గోపాల్, వేములపల్లి సుబ్బారావు, అధ్యక్షులుగా నాగిశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మోతె ఇంద్రసేనారెడ్డి, కోశాధికారిగా డా.నాగిశెట్టి ప్రసద్, ప్రధాన కార్యదర్శిగా మోతె ఇంద్రసేనారెడ్డి, కోశాధికారిగా డా.పెండెం భాస్కర్, సభ్యులుగా వెంకట్, రామ్‌రాజ్, భాస్కర్‌రెడ్డి, సురేష్, శ్రీనివాసులును ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల ఒత్తిడిమయ జీవన విధానంలో నడక అనేది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని క్రమం తప్పకుండా వాకింగ్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ జిమ్ సెంటర్ నుండి యోగా కేంద్రాముల అభివృద్ధి, వాకింగ్ ట్రాకుల అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా కోరారు. ఇవేకాకుండా వాకింగ్ అసోసియేషన్ తరుపున హరితహారం, విద్యా, వైద్యపరంగా అవసరమైన పేదలకు సామాజిక కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డా.రవి, కృష్ణ, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, క్రిష్ణ, అమీన్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రభాకర్, బద్రుసార్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రక్షణ కోసమే షీటీంలు పనిచేస్తున్నాయి




మహబూబాబాద్,జూన్7,(ప్రభాతవార్త)

విద్యార్థినిలు, మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని జిల్లా అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య అన్నారు. శుక్రవారం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన షీటిం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఎంతో జాగ్రత్తగా ఉండాలని ఇంటి నుండి బయటకు వచ్చినప్పటి నుండి తిరిగి ఇంటికి వెళ్లే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా షీటీం ఏఎస్ఐ ఆనందం మాట్లాడుతూ విద్యార్థినిలు, మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురైతే వెంటనే షీటీంలను సంప్రదించాలని సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేయాలని తెలిపారు. మహబూబాబాద్ షీ టీమ్స్ వాట్సప్ నెంబర్లు 8712656935, 7901142009 నెంబర్లను సంప్రదించాలన్నారు. షీటీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిడిలు తీసిన గొల్లకుర్మలకు నగదు బదిలీ చేయాలి

బయ్యారం,జూన్7,(ప్రభాతవార్త)

డిడిలు తీసిన గొల్లకుర్మలకు నగదు బదిలీ చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వయ్యావుల మల్లయ్య డిమాండ్ చేశారు. జిల్లా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేలమంది డిడిలు కట్టి ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా గొర్రెల పంపిణీపై స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఆందోళన చేస్తామన్నారు. డిడిల డబ్బులు తిరిగి ఇవ్వడం కాకుండా గొర్రెలకు బదులుగా నగదుబదిలీ చేసి గొల్లకుర్మలను ఆదుకోవాలని కోరారు. గతంలో గొర్రెల పంపిణీలో అనేక అక్రమాలు జరిగాయని విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రఘుయాదవ్, గోవిందు, మల్లేశం, మల్లేష్, రాజుయాదవ్, శ్రీనివాస్, మల్లయ్య, శ్రీను, రాంబాబు, రవి, వీరన్న, నరేందర్, రమేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




## నిబంధనలు పాటించని మాంటిస్సోరి హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జూన్ 7, (ప్రభాతవార్త)

మాంటిస్సోరి పేరుతో అనుమతి ఉంటే దానికి భిన్నంగా మాస్టర్‌మైండ్స్ మెడికల్ ఐఐటి పేర్లతో నర్సంపేట పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖాధికారి, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కానీ విద్యాశాఖ అధికారులు చెప్పినప్పటికి కూడా పట్టించుకోకుండా మాస్టర్ మైండ్ పేరుతో స్కూల్ యాజమాన్యం ప్రచారం నిర్వహిస్తుందన్నారు. ఇట్టి పాఠశాల నిర్వాహకులపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు ప్రశాంత్, వినోద్, రఘు, శ్రీధర్, మురళి, కృష్ణ, రవీందర్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో పిచ్చిమొక్కల తెలగింపు

నర్సంపేట, జూన్ 7, (ప్రభాతవార్త)



పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ సూచనల మేరకు కూరగాయల మార్కెట్ వద్ద, పెద్ద కాలువ వద్ద, సంజీవని ఆశ్రమం కాలనీ సైడ్ డ్రైనేజీ, వేపుగా పొరిగిన చెట్టు కొమ్మలను జేసిబి తో తొలగించి పూడికలు తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా గ్రంథాల య శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వం గౌడ్, డాక్టర్ మోహన్‌రావు, సంగెపు శ్రీధర్, జవాన్‌భారత్, 11వ వార్డు మున్సిపాలిటీ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను భయాందోళనకు గురి చేస్తే చర్యలు

దుగ్గొండి, జూన్ 7, (ప్రభాతవార్త)

ప్రజలను భయాందోళనకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ పరమేష్ అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన పరికి కట్టయ్య మద్యం మత్తులో గిర్నిబావి గ్రామానికి వచ్చి రోడ్డుపై ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ చేతిలో ఇనుపరాడ్ పట్టుకొని బూర్గుల రమేష్ ఇంటి వద్దకు వెళ్ళి బెదిరించి ఫర్నిచర్‌ను ధ్వంసం చేసినందుకు పరికి కట్టయ్యపై కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందన్నారు. రౌడీ వేశాలు వేస్తే ప్రజలను భయాభ్రాంతులకు గురిచేసే వారిపై భూతగాదాలలో గొడవలు పెట్టుకున్న ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**CHANGE OF NAME**

I, **PRODDUTURI HANUMANTHA RAO**, S/O PRODDUTURI PREMSAGAR, H.No:1-73, Samba Thanda, Venkatapuram, Bayyaram, Mahabubabad District, my old passport vide passport No:M5899087 is PRODDUTURU HANUMANTHA RAO. But My correct name is PRODDUTURI HANUMANTHA RAO. My name as PRODDUTURI HANUMANTHA RAO, Instead of **PRODDUTURU HANUMANTHA RAO.**




# చదువులు నేర్చుకోండి .. సంస్కారంపెంచుకోండి

**-బాలల్లారా రండి ..**

**మీ కోసమే బడిబాట**

**-బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ**

**పాఠశాల (బాలురు) ఆధ్వర్యంలో**

**ఘనంగా బడిబాట**

**-గ్రామాల్లో చైతన్యపరుస్తున్న**

**ఉపాధ్యాయులు**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

నేడు ప్రభుత్వం బడి ఈడు పిల్లలను బడిలో చేర్పుకుని వారి ఆర్థిక స్వావలంభన దిశగా పయనింపజేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాటను ప్రతి ఒక్కరూ విజయవంతంగా చేసి విధిగా అందరూ భాగస్వాములు కావాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ గిరిజన



ఆశ్రమ పాఠశాల (బాలురు) ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా బడిబాటను నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పుకుని చదువులు నేర్పుకుని తలరాతను మార్చుకోమని పల్లెల్లో ఉపాధ్యాయులు వినూత్న ప్రదర్శన చేపట్టారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుపై బూర్గంపహాడ్ మండలంలోని ఇరవెండి శ్రీరాంపూర్, చింతకుంట గ్రామంలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ .. బడికి దూరమైన దుర్భర జీవితాన్ని గడుపుతున్న చిన్నారుల కోసమే ప్రభుత్వం ఈ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుందని మీ చెంతకు ఉపాధ్యాయులు వస్తారని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారంను అందించి ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందిస్తారని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యాబోధనకు ప్రభుత్వ బడులే మార్గదర్శకమని చిన్నారుల తల్లిదండ్రులను చైతన్య పరిచారు. ప్రైవేటు బడులు వద్దు .. ప్రభుత్వ బడులే ముద్దు అంటూ ఖరీదైన విద్యాబోధన వెనుక ఎన్నో కష్టాలుంటాయని, ప్రైవేటు పాఠశాలలో చేర్చి మీ బతుకులను ఇబ్బందులకు గురి కావద్దని, ఇలాంటి విద్యాభారం తల్లిదండ్రులకు కాకుడా ఉచితంగా అన్ని రకాల వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాల నమ్మాలని తెలిపారు. బడికి దూరమై బాల్యాన్ని బుద్ది చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యాబుద్ధులు నేర్చుకుని సమాజానికి ఒక మంచి మార్గదర్శకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దూప్లా, బాబూరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయాలను అరికట్టాలి

**-దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌లో**

**ఫిర్యాదు చేసిన నర్సాపురం గ్రామమహిళలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో విచ్చలవిడిగా గుడుంబా విక్రయాలను నిర్వహిస్తున్నారని అట్టి విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నర్సాపురం గ్రామ మహిళలు శుక్రవారం దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో మహిళలు ఈ ఫిర్యాదును చేశారు. పలుమార్లు ఎక్సైజ్ శాఖ అధికారులకు గుడుంబా విక్రయాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, గుడుంబా విక్రయాల వలన గ్రామాల్లో, కుటుంబాల్లో ఘర్షణలు చోటుచేసుకు న్నాయని, తక్షణమే గుడుంబా విక్రయాలను అరికట్టాలని మహిళలు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం గ్రామ మహిళలు కనుకు రమాదేవి, పుల్లమ్మ, భారతి, లక్ష్మి, వెంకటనర్సమ్మ, వెంకటమ్మ, భువనమ్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు సమస్యలను నివారించాలని కాంగ్రెస్ నాయకుల వినతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలో విద్యుత్ సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని, చిన్నపాటి వర్షం, గాలి దుమారానికే విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. ములకపాడు గ్రామంలో ఉన్న దుమ్ముగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏఈ రామ్మోహన్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ బృందం శుక్రవారం కలిసి మండలంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలపై ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. తరుచూ కరెంటు పోవడం వల్ల గృహ వినియోగదారులు, చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని, మండలంలో త్రిఫేజ్ విద్యుత్ సరఫరా సమస్యలు పరిష్కరించాలని ఏఈ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శిరపు అప్పలరెడ్డి, నాటరాజుస్వామి, గద్దం బాలాజీ, కెల్లా శేఖర్, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విక్రయాలకు నిల్వ ఉంచిన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



పలు షాపుల్లో విక్రయాలకు నిల్వ ఉంచిన గుట్కా ప్యాకెట్లను శుక్రవారం పట్టణ ఎస్సై విజయలక్ష్మి విస్తృతంగా దాడులు నిర్వహించి స్వాధీనపరుచుకున్నారు. ఈ మేరకు ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ... పట్టణంలో గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచి చిన్న చిన్న పాన్‌షాపులకు తరలిస్తున్నారనే సమాచారంతో నెహ్రూ మార్కెట్‌లో ఆశాపుర, వినాయక ట్రేడర్స్, బిహారా ఫ్యాన్సీ, సాగర్ ఫ్యాన్సీ, రాందేవ్, మాత ఎంటర్ప్రైజెస్ షాపులలో దాడులు నిర్వహించగా భారీ గుట్కా ప్యాకెట్లు లభ్యమయ్యాయని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.5లక్షలు ఉంటుందని తెలియజేశారు. గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని విక్రయదారులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించాలి

**-రోజు కూలీ రూ.600లకు పెంచాలి**

**-సీపిఐ(ఎం.ఎల్)మాస్‌లైన్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సక్రమంగా వేతనాలు చెల్లించాలని రోజు కూలీని రూ.600లకు పెంచాలని సీపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంద అనుబంధ సంఘం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక, నడికుడి, ధర్మారం గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కూలీలతో పనిచేయించుకున్న 15 రోజుల తరువాత కొలతలు తీయడం సరైన విధానం కాదని, కొలతలతో సంబంధం లేకుండా వేతనం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధి కార్మికుల వేతనాలు చెల్లించాలని, ఉపాధి హామీ పనుల్లో రైతులకు ఉపయోగపడే పత్తి గింజలు వేయడం, మిరప నాట్లు నాటడం, వరినాట్లు వేయడం, కుప్పలు పూడ్చడం తదితర ముఖ్యమైన పనులకు వ్యవసాయ అనుసంధానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు టీ.వీరస్వామి, టీ.చిన్నయ్య, లక్ష్మయ్య, సుశీల, రాజమ్మ, నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్‌లో క్షుద్ర పూజలు

**-భయాందోళనలో గ్రామస్తులు**

*చర్ల ప్రభాతవార్త:*



చర్ల మండల కేంద్రంలోని సాయి నగర్‌లో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్ల ముందు క్షుద్ర పూజలు చేస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. గ్రామానికి చెందిన గద్దం నాగరాజు జంజిరాల భద్రయ్య ఇంటి అర్ధరాత్రి క్షుద్ర పూజలు చేసారని తెలిపారు. పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, తల వెంట్రుకలతో పూజలు చేసారని, దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

## ఆర్ఎంపీ వైద్యానికి చట్టబద్ధత కల్పించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఆర్ఎంపీ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ బృందాల తనిఖీలు తక్షణమే నిలుపుదల చేయాలని సీపిఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ ప్రజాపంద డివిజన్ నాయకుడు సున్నం వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామంలో ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సున్నం వీరభద్రం మాట్లాడుతూ .. ప్రభుత్వం నియమించిన హెల్త్ ఆశావర్కర్‌లు, ఇచ్చే ట్యాబ్‌లెట్‌లు, ప్రజలకు వచ్చే అనారోగ్య సమస్యలు తగ్గించడం లేదని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆర్ఎంపీ వైద్యులకు చట్టబద్ధత కల్పిస్తే గ్రామాల్లో ఉన్న ప్రజల ఆరోగ్యాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. పట్టణంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులను పట్టించుకోకుండా గ్రామాల్లో ఉన్న ఆర్ఎంపీ వైద్యుల నోట్లో మన్నుకొట్టే ప్రయత్నాలు ప్రభుత్వం చేపట్టిందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాయన్న, కొమరం బాబు, కుర్స రామచిట్టి, అర్జున్, గంగరాజు, కన్నయ్య, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన టీవీలు, ఫ్రిజ్‌లు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం వచ్చిన చిన్నపాటి గాలి దుమారానికి విద్యుత్ స్తంభం వైర్లపై చెట్టు కొమ్మలు పడడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి గ్రామంలోని కొంతమంది ఇండ్లలో టీవీలు, ఫ్రిజ్‌లు కాలిపోయాయి. దీంతో ఏం జరిగిందో అర్థం కాక ఇండ్లలో ఉన్న ప్రజలు కేకలు వేశారు. కాగా టీవీలో, ఫ్రిజ్‌లో షాట్ సర్క్యూట్ అయి పొగలు రావడంతో భయాందోళనకు గురయ్యారు. దుమ్ముగూడెం బ్రాంచ్ పోస్టు తపాలా కార్యాలయంలో కంప్యూటర్ సీపీయూ, మానిటర్ విద్యుత్ షాట్ సర్క్యూట్ కాలినట్లు తెలిసింది. విషయాన్ని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది చెట్టుకొమ్మలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

## నోట్ పుస్తకాలు విక్రయాలు ఆపాలని ఎమ్మెల్యే వినతి

*తొర్రూరు,జూన్ 07,ప్రభాతవార్త*

ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు నోట్ పుస్తకాలు స్కూల్ యూనిఫార్మ్ ఇతర స్టేషనరీ సామాన్లు ప్రైవేటు పాఠశాలల్లో విక్రయాలు నిలిపివేయాలని కోరుతూ స్టేషనరీ బుక్స్ వ్యాపారులు గురువారం ఎమ్మెల్యేకి యశస్విని రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంగం అధ్యక్షుడు గంజి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలు చూపట్టడం వల్ల తమ ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విక్రయాలు చేపట్టొదని ఉత్తర్వులు జారీ చేసిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు పుస్తకాలు కొనాలని ఆదేవ్యాలు జారీ చేస్తూ మెసేజ్లు పెడతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాపారులు ఉప్పలయ్య, వెంకట్, సూరిబాబు, వసంత్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్య... కార్పొరేట్ పాఠశాలల కంటే దీటుగా ఉండాలి...

### విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంపై శ్రద్ధ చూపాలి..
### ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు ఎక్కువ చదివేల కృషి చేయాలి.
### స్కూల్ ప్రారంభం కాబోయేసరికి సర్వం సిద్ధం చేయాలి..
### నేరడ స్కూల్ ప్రహరీ గోడకు అనుమతులు ఇచ్చిన కలెక్టర్ వి పి గౌతమ్



**చింతకాని, జూన్ 7,, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలలో విద్య కార్పొరేట్ పాఠశాలల కంటే దీటుగా ఉండాలని పల్లెల్లో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు కావలసిన వసతులు త్వరితగతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి గౌతమ్ తెలిపారు శుక్రవారం మండల పరిధిలో రాఘువాపురం, లచ్చగూడెం, నేరడ, నాగిలిగోండ, తదితర గ్రామాల లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం పై ఎక్కువ శ్రద్ధ వహించి బోధించాలన్నారు. పాఠశాలల ప్రారంభం కాబోయే సరికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వం సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు ఎక్కువ మంది విద్యార్థులు వచ్చేలా అవగాహన కల్పించాలని పాఠశాల ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను కూడా వీవైనంతవరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేలా విద్యార్థి తల్లిదండ్రులకు తెలపాలన్నారు. లక్షల్లో ఫీజులు కట్టి విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపడం కంటే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మేము ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నామని వారికి తెలియపరచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలలో బోధించడం లేదని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం పాఠశాలల్లో అన్ని వసతులను బాత్రూం తరగతి గదులను



విద్యార్థులకు కావలసిన బెంచెస్ ఇలా అనేకం ఆయన తనిఖీలు చేశారు నేరడ గ్రామంలో ఉన్న పాఠశాలలో గతంలో 10వ తరగతి చదువుతున్న ఆడపిల్లల పట్ల బయట తిరిగే ఆట మూకలు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పాఠశాలల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామస్తులు నేరడ గ్రామం ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, పేరిక ప్రభాకర్, గుండెపోగు అఖిల్, కేతిబోయిన పుల్లయ్య, వెంకటేశ్వర్లు మరికొందరు గ్రామస్తులు కలెక్టర్‌ను కోరగా కలెక్టర్ స్పందించి ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే అనుమతులు జారీ చేశారు. అనంతరం నాగలిగొండ ఎస్సీ కాలనీలో ఉన్న పాఠశాలలను పరిశీలించి అక్కడ వసతులు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలు ప్రారంభం కాబోయే సరికి సర్వం సిద్దంగా ఉంచాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల తహాశీల్దార్ అనంతుల రమేష్‌బాబు, ఎంపీడీవో రామయ్య, ఎంఈవో మోదుగు శ్యామ్‌సన్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు మురళి తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



**దుగ్గొండి, జూన్ 7, ప్రభాతవార్త**
గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ఎంఆర్‌సి భవనంలో శుక్రవారం పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తారన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలను కాపాడుకోవాలన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు నర్సింహులు, రఘు, వీరభద్రయ్య, జుమ్మిలాల్, కరుణ, సిఆర్‌పిలు సరిత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమం



**నెక్కొండ, జూన్ 7,ప్రభాతవార్త**
బడి బాట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆవాస ప్రాంతంలోని బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమం నెక్కొండ గ్రామంలో నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామ పంచాయతీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సదానందం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమమును గ్రామంలోని తల్లిదండ్రులు ఈ అవకాశంను ఉపయోగించుకొని మీ పిల్లలను మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు జాన్ నాయక్, ఉపాధ్యాయులు ఐలయ్య, బాలికల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## జయశంకర్ బడిబాట



**మధిరరూరల్, జూన్ 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీతో శుక్రవారం జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, పోషక విలువలతో కూడిన భోజనం, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో మెరుగైన విద్యాబోధన తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిడమానూరి సంధ్య వంశీ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వూట్ల శంకర్రావ్, వూట్ల రాధాకృష్ణ, ఉపాధ్యాయులు భూలక్ష్మి, సుజాత, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, డ్వాక్రా, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యేలను సన్మానించిన మధిర నాయకులు



**మధిరరూరల్, జూన్ 7, ప్రభాతవార్త:**
ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నందిగామ ఎమ్మెల్యేలను శుక్రవారం మధిర టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా



గెలిచిన ఎమ్మెల్యేలు శ్రీరామ్ తాతయ్య, తంగిరాల సౌమ్యలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లాది హన్మంతరావు, చెరుకూరి కృష్ణారావు, మార్నీడి పుల్లారావు, పాశం రామనాథం, మాదాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ బడిబాట



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 7 - (ప్రభాతవార్త):*
బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో అర్హత ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ఉచిత సౌకర్యాల గురించి తెలియజేశారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లో కూడా సీట్లు ఉన్నాయని, పిల్లలను చేర్పించండి అని బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ హేమంతరావు ఈ బడిబాటలో పాల్గొని బీసీ హాస్టల్స్‌లో చేరాలని చెప్పారు. టీచర్ శౌరి ఇన్నయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న విజయం పట్ల కాంగ్రెస్ హర్షం

*తల్లాడ, జూన్ 07, (ప్రభాతవార్త*
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించడం పట్ల గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. రెండో సారి ఎమ్మెల్సీ బరిలో నిలిచిన తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతులో విజయదంకా మ్రోగించారని గుర్తు చేశారు.

## రాష్ట్ర స్థాయి సిల్వర్ మెడల్ సాధించిన గిరిజన ఆణిముత్యం



*తల్లాడ, జూన్ 07, (ప్రభాతవార్త*
మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామానికి చెందిన గిరిజన ఆణిముత్యం ధర్మసోత్ సింధు ప్రియ హన్మకొండలో నిర్వహించిన పదో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలో రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించింది. ఖమ్మం ఉమెన్స్ కాలేజీలో చదువుతున్న సింధు ప్రియ అండర్ 20 బాలికల విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించడం పట్ల పలువురు ఆమెను అభినందించారు.

## గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి

*చెన్నారావుపేట, జూన్ 7, (ప్రభాతవార్త*
గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న దున ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని పలువురు ఎంపిటిసి సభ్యులు పేర్కొన్నారు. మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం శుక్రవారం ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. వివిధ శాఖల వారిగా అధికారులు సమీక్షా నిర్వహించ సాగారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి సభలో మాట్లాడుతూ అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. చెన్నారావుపేటలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు సక్రమంగా అందడం లేదన్నారు. దీంతో గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోతుందన్నారు. వారికి సక్రమంగా వేతనాలు రావడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. గ్రామంలో సైతం మంచినీటి కొరత ఎక్కువగా ఉందన్నారు. ఆదర్శంగా ఉండాల్సిన మండల కేంద్రం అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఉప్పరపల్లి, లింగగిరి, లింగాపురం, ఎల్లాయిగూడెం గ్రామాలకు బస్సు సౌకర్యాలు కొనసాగించాలని సభ్యులు విజేందర్‌రెడ్డి, రమేష్, లక్ష్మి, రమాబాయిలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలం మొదలైనందున మురుగు నీరు లేకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు కృషి చేయాలన్నారు. కాగా ఆయా శాఖల వారిగా అధికారులు నివేదికలు అందించగా చేసినతీర్మానాలకు సభ్యులుఆమోదించగా సభను ముగించారు.

## ఏకరూప దుస్తులు సకాలంలో పూర్తి చేసి అందజేయాలి

### - మండల ప్రత్యేక అధికారి సులోచనారాణి



*చుంచుపల్లి, జూన్ 7 - (ప్రభాతవార్త):*
ప్రభుత్వం ద్వారా సరఫరా చేస్తున్న ఏకరూప దుస్తులను సకాలంలో పూర్తి చేసి పాఠశాలలకు అందించాలని మండల ప్రత్యేక అధికారి సులోచనారాణి సూచించారు. మండలంలోని బాబూక్యాంప్ పాఠశాల పిల్లలకు ఏకరూప దుస్తులు తయారు చేస్తున్న కుట్టు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. టైలర్ల వదనద ఉన్న దుస్తులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసి అప్పగించాలన్నారు. ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న సందర్భంగా త్వరితగతిన ఏకరూప దుస్తులు కుట్టడం పూర్తి చేయాలని, కుట్టిన దుస్తులను సంబంధిత పాఠశాలలకు సకాలంలో అందజేయాలని చెప్పారు. అనంతరం పాఠశాలలను పరిశీలించారు. పారిశుధ్య పనులు చేయాలని చెప్పారు. పిచ్చిమొక్కలను తొలగించి మరుగుదొడ్లు, మూత్రశాలలను శుభ్రపర్చాలని చెప్పారు. ఆమె వెంట ఎంపీవో గుంటి సత్యనారాయణ ఉన్నారు.

## రేపు జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష



*కొత్తగూడెం లీగల్, జూన్ 7 - (ప్రభాతవార్త):*
ఈ నెల 23వ తేదీన తెలంగాణ హైకోర్టు వారు నిర్వహించనున్న జూనియర్ సివిల్ జడ్జి స్క్రీనింగ్ టెస్టును యువ న్యాయవాదులు విజయవంతంగా ఎదుర్కోవడంలో సహాయ పడేందుకు నమూనా మోడల్ టెస్టును కొత్తగూడెంలో ఈనెల 9న నిర్వహించనున్నట్లు ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ ప్రసాదరావు, రమేష్‌కుమార్ మక్కడ్‌లు తెలిపారు. ఐలు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్ష కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జరుగుతుందని, ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అవుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మోడల్ పరీక్ష జరుగుతుందన్నారు. తమతో పాటు కిలారు పురుషోత్తంరావు, కిషన్‌రావు, వెంకట నర్సయ్య, శివరాంప్రసాద్‌లను సంప్రదించాలని వారు కోరారు.

## ఎస్ఎస్‌వోను కలిసిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు



*రుద్రంపూర్, జూన్ 7 - (ప్రభాతవార్త):*
సింగరేణి కొత్తగూడెం ఏరియా ఎస్ఎస్‌వోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌ను ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తమ సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో టి.మోహన్, నగేష్, ఇళ్ల రాజేష్‌లు ఉన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పిల్లలను సర్కార్ బడిలో చేర్పించాలి




*రుద్రంపూర్, జూన్ 7 - (ప్రభాతవార్త):*
బడిఈడు పిల్లలను సర్కార్ బడిలో చేర్పించాలని రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రభుదయాళ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పంజాబ్‌గడ్డ, నాగయ్యగడ్డ, త్రీ ఇంక్లైన్ ప్రాంతాల్లో ర్యాలీ చేశారు. బడి ఈడు ఉన్న పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నినాదాలుచేశారు. చదువే తలరాతని మారుస్తుందని, పాఠశాల అభివృద్ధి, ప్రగతి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ నెల 13 వరకు దోస్త్ రెండో డ్రైవ్ అడ్మిషన్లు

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 7 - (ప్రభాతవార్త):*
కొత్తగూడెం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరడానికి దోస్త్ రెండో డ్రైవ్ అడ్మిషన్లకు చివరి తేదీ ఈ నెల 13వ తేదీ వరకు ఉందని కళాశాల ప్రిన్సిపాల్ హావీలా తెలియజేశారు. రెండో డ్రైవ్‌లో అడ్మిషన్లు పొందడానికి ఇంటర్మీడియట్ పాసైన వారు ఈ నెల 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. వెబ్ ఆప్షన్ జూన్ 6 నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టు జూన్19వ తేదీ వరకు ఉంటుందని, జూన్ 6 నుంచి 13 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సీట్లు అలాట్‌మెంట్ జూన్ 18న, ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టు జూన్ 19 నుంచి జూన్ 24వ తేదీ వరకు ఉంటుందని చెప్పారు. మరింత సమాచారం కోసం 9948175600 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో గెలుపొందిన జిల్లా అథ్లెట్లు

### - జిల్లాకు 7 బంగారు, 11 రజిత, 4 కాంస్య పతకాలు



*కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 7 - (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 6,7 తేదీల్లో జరిగిన పదవ రాష్ట్ర సీనియర్, యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌సిప్‌లో జిల్లా అథ్లెట్లు 30 మంది పాల్గొని 22 పతకాలు సాధించారు. వాటిలో 7 బంగారు, 11 రజితాలు, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. ఓవరాల్ ఛాంపియన్‌సిప్ 18 పాయింట్లతో యూత్ బాలికలు ఛాంపియన్‌షిప్ సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహిధర్ తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను, కోచ్‌లు నాగేందర్, శివ, నరేష్, మల్లికార్జున్‌రావు, జన్ను గిరిప్రసాద్, ఎం.కృష్ణలను జిల్లా క్రీడల అధికారి సంజీవరావు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు జీవీకే మనోహర్‌రావు, మొగిలి, రాసపల్లి రాజేంద్రప్రసాద్, స్టాన్యూజోన్స్, సారంగపాణి, చీఫ్ కోచ్ ఆఫ్ ఇండియా నాగపురి రమేష్, గొట్టపు రాధాకృష్ణలు అభినందించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

#### - కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : నిమ్మల రాంబాబు




**పాల్వంచ, జూన్ 7 - ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఇఫ్టూ జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు అన్నారు. పాల్వంచ పట్టణంలోని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో పార్టీ అనుబంధ సంఘం ఇఫ్టూ జిల్లా నాయకుడు రాంబాబు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లోనే పథకాలన్నీ అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు నెలలు పూర్తి అయినా కానీ పథకాలు అమలు చేయడంలో ఇంకా ప్రకటనలకే పరిమితమవుతున్నారని, కొన్ని హామీలు చేసినప్పటికీ మిగతా పథకాలు అమలు చేయడానికి ఎందుకు తాత్సారం వహిస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను పేద ప్రజలకు ఉపయోగపడేలా కాకుండా దొంగలు, దోపిడీ దారులకు ఎక్కువగా లాభం చేకూరేలా వ్యవహరించడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీకి ఉనికిని లేకుండా పోయే పరిస్థితికి దిగజారిందని అన్నారు. పాల్వంచ కేటీపీఎస్ ఉద్యోగులకు ఈపీఎఫ్ తొలగించి జీపీఎఫ్ వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయబారపు వెంకటేశ్వర్లు, పగిడిపల్లి సంజీవరావు, కుంజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్

**ఖానాపురం, జూన్ 7, ప్రభాతవార్త**

అశోక్‌నగర్ గ్రామంలో కోయకుల ఆదివాసీ ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు. పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న రవీందర్ రావు మాట్లాడుతూ ఆదివాసీల అందరికీ మరియు అశోక్‌నగర్ గ్రామ ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి దయ దక్షిణాలతో ఆశీర్వాధంతో ఈ ప్రాంత ప్రజలంతా ఆయురారోగ్యంగా ఉండాలని సుభీక్షంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డికి మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు ఉండాలని అన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్, కోయ కుల సంఘం దొర వట్టం పేరుమన్న పటేల్, కొట్టెం నర్సయ్య, మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, మాజీ వార్డ్ మెంబర్ పోనుగోటి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునేందర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ముసుకు మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి కర్ల రాజేందర్, యూత్ కార్యదర్శి దొడ్ల మురళీ, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు కదురు సారయ్య, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు జాడి వెంకటేష్, గ్రామ కార్యదర్శి ఈసం నర్సయ్య, బొంపల్లి అనిల్, దొడ్ల కిరణ్, ఏరూప లక్ష్మణ్, ఇరుప వీరస్వామి, ఆదివాసి కుల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ సెంటర్స్ ఆకస్మికంగా తనిఖీ

**నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం నర్సంపేట పట్టణంలో అధిక మొత్తంలో మీసేవ సెంటర్స్‌లో డబ్బులు ఎక్కువ వసూలు చేస్తున్నారు అనే సమాచారంతో శుక్రవారం నర్సంపేట పట్టణం మరియు మండలంలోని మీసేవ సెంటర్స్‌ని ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగముగా అన్ని మీసేవ సెంటర్స్‌లో రేట్స్ చార్ట్, లోగోస్ మరియు మీసేవ కాల్ సెంటర్ నెంబర్‌ను స్థానిక మండల తహసీల్దార్, ఈడీఎం మరియు డీఎం నెంబర్స్ మీసేవ సెంటర్స్‌లో ఏర్పాటు చేసారో లేదా అని తనిఖీ చేశారు. అధిక మొత్తం వసూలు చెసినచో మరియు మీసేవ సెంటర్ ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశంకి మార్చినచో సెంటర్స్ అట్టి సెంటర్స్‌పై చర్య తీసుకోబడును అని మరియు ప్రజలు ఎవరైనా మీసేవ సెంటర్స్ ఉన్నా రేట్స్ ప్రకారం కాకుండా అధిక వసూలు చేసినచో పై నెంబర్‌కి ఫోన్ చేసి తెలుపగలరు. ప్రజలు ఎవరైనా రేట్స్ ప్రకారం అమౌంట్ ఇవ్వగలరు అని తెలియజేశారు. ఈ తనిఖీలో ఈడీఎం రాజకుమార్, టిఎస్‌టిఎస్ డీఎం యుగేందర్, టిఎస్ ఆన్‌లైన్ డీఎం రాకేష్ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగాపంచామృతాబిషేకం



**పాల్వంచ రూరల్, జూన్ 7 - ప్రభాతవార్త:**

మండలంలోని కేశావపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం దేవస్థాన ఈవో సుదర్శన్ ఆదేశాల మేరకు పంచామృతాభిషేకం వైభవంగా నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థానం



నుంచి భక్తులు అమ్మవారి జన్మస్థలం వదనద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు పూజలు చేశారు. అభిషేకాలు నిర్వహించారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

**పాల్వంచ టౌన్, జూన్ 7 - ప్రభాతవార్త:**



ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తీర్మానం చేసి వంద శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తలపెట్టిన గిరిజన సంస్థల శాఖ కమిషనర్ కార్యాలయం ఎదురుగా ధర్నాను జయప్రదం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్‌నాయక్ అన్నారు. పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు గుగులోత్ కుశా నాయక్ అధ్యక్షత వహించారు. అనంతరం రాజేష్‌నాయక్ కరపత్రాలను విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో డీఎస్సీ 2024 నోటిఫికేషన్ ప్రకటనలో ఆర్టికల్ 244(1) అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నేపద్యంలో ఏజెన్సీ డీఎస్సీ, జనరల్ డీఎస్సీ రెండు రకాల నోటిఫికేషన్ ప్రకటించాలని, జనరల్ డీఎస్సీని ప్రకటించడం ద్వారా షెడ్యూల్డ్ ఏరియా ప్రాంతంలో రాజ్యాంగ ఉల్లంఘన అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నూనావత్ రవి నాయక్, గుగులోత్ లాల్‌సింగ్, కల్తీ పాపయ్య, భట్టు వీరన్న, భూక్యా కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ఘన విజయం

**పాల్వంచ, జూన్ 7 - ప్రభాతవార్త:**



నల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. మల్లన్న గెలుపు కోసం ఓట్లు వేసిన పట్టభద్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## డంపింగ్ యార్డులు ఊరిబయట ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ టౌన్, జూన్ 7 - ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ ద్వారా సేకరించిన చెత్తను స్వచ్ఛ ఆటోల ద్వారా ఊరిబయట వేయడానికి డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మున్సిపల్ చెత్తను రవాణా చేసే స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లు శుక్రవారం పాత పాల్వంచ ఊరి మధ్య నుంచి తీసుకెళ్తుండగా గ్రామస్తులు అడ్డుకొని స్వచ్ఛఆటోలను నిలిపివేశారు. మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామితో పాటు మున్సిపల్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. పాత పాల్వంచ రజకవీధికి సంబంధించిన



గ్రామస్తులు కొత్వాల దృష్టికి తీసుకెళ్లగా ఆయన హుటాహుటిన అక్కడకు చేరుకొని మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఊరి మధ్య నుంచి పూజా సముదాయాలు, నివసించే ప్రాంతాల నుంచి చెత్త వాహనాలను తరలించడం వల్ల దుర్వాసనలు ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. పాత పాల్వంచ ఊరి మధ్య నుంచి వెళ్లే వాహనాలను వెంటనే నిలిపివేయాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే ఏ కార్యక్రమంఅయినా సహించేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ రెండు నెలల వ్యవధి కోరి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు స్వచ్ఛ ఆటోలను తరలించారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, గ్రామస్తులు యాకూబ్, రెహమాన్, కరీం, రజక సంఘం నాయకులు దారా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

**పాల్వంచ రూరల్, జూన్ 7 - ప్రభాతవార్త:**



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయం పునర్నిర్మాణానికి పాల్వంచ టీచర్స్ కాలనీకి చెందిన అమ్మవారి భక్తులు పోటు ప్రకాశరావు, వాణి దంపతులు రూ.10,116 విరాళం అందజేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాలను అందజేశారు.

# నేడు మృగశిర కార్తె

## ఏరువాక సాగరో రన్నో చిన్నన్నో

### -మృగశిర కార్తె నాడు చేపలకు భలే గిరాకీ



ఖమ్మం కల్చరల్ ,జూన్ 7, ప్రభాతవార్త: రోహిణి కార్తె భానుడి ప్రచండ ప్రతాపానికి ఉక్కిరి బిక్కిరైన ప్రజలు మృగశిర కార్తెలో ముంగిళ్లు చల్లబడటంతో ఉపశమనం పొందుతారు. శనివారం నుంచి మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. సూర్యుడు ఒక్కొక్క నక్షత్రంలో 14 రోజుల పాటు ఉంటాడు. సూర్యుడు ఏ నక్షత్రానికి సమీపంలో ఉంటే ఆ కాలానికి (కార్తె) ఆ నక్షత్రం పేరు పెడుతారు. సౌరమానం ప్రకారం లెక్కించబడటంతో ఈ కార్తెలు ఆంగ్ల (గ్రెగోరియన్) క్యాలెండర్ ప్రకారం దాదాపు ప్రతి సంవత్సరం ఒకే తేదిల్లో వస్తాయి. అశ్విని తో ప్రారంభమై రేవతితో ముగిసే కార్తెలు27 నక్షత్రాల పేర్లతో ఇరవైఏడు ఉంటాయి. మృగశిర కార్తె ప్రవేశాన్ని వర్షారంభానికి సూచనగా భావిస్తారు. రోహిణికార్తెలో రోళ్లు పగేలే ఎండగా సతమతమైన జీవకోటికి ఈ కార్తెలో రాళ్లు సహితం మెత్తబడతాయని ప్రజల నమ్మకం. ఈ కార్తెలో వచ్చే నైరుతి రుతుపవనాలతో వాతావరణం చల్లబడి ఉపశమనం కలుగుతుంది. మృగశిర కార్తెను రైతులు ఏరువాక సాగే కాలమని అంటారు. ఏరువాక అంటే నాగటిచాలు అని అర్థం. ఈ కాలంలో తొలకరి జల్లులు పడగానే పొలాలన్ని దున్ని పంటలు వేయడం మొదలు పెడతారు. మృగశిర కార్తె మొదటిరోజుని ప్రజలు వివిధ ప్రాంతాల్లో మృగశిర, మృగం, మెరుగు,మిర్గం పేర్లతో పండుగల జరుపుకుంటారు. ఈ రోజు ప్రజలు బెల్లంలో ఇంగువను కలిపి తింటారు. ఇంగువ శరీరంలో వేడిని అధికం చేసి వర్షాకాలంలో సోకే జలుబు, ఇతర వ్యాధులను నియంత్రిస్తుందని భావిస్తారు. మృగశిర కార్తె ప్రారంభం రోజు చేపలు, ఇతర మాంసాహారం తింటే వ్యాధులు దూరమవుతాయని ప్రజల నమ్మకం. ఉబ్బసం(అస్తమా) రోగులకు యేటా మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బత్తిని సోదరులు చేపమందు ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. మృగశిర నక్షత్రం దేవగణానికి చెందినది. దీనికి అధిపతి కుజుడు. ఈ నక్షత్రంలో జన్మించిన వారు మంచి అదృష్టం కలిగి ఉంటారని భావిస్తారు. పూర్వం వైశంపాయుడు మృగశిరకార్తె రోజునే ఆయన శిష్యుడైన యాజ్ఞవల్క్యునికి తైత్తిరియోపనిషత్తు బోధించాడని అంటారు. ఈ ఉపనిషత్తు వర్షాధిపతియైన వరుణ దేవుని ప్రార్థనతోనే ప్రారంభమవుతు ంది. అటు పరమాత్మకు ఇటు లౌకిక వ్యవహారాలకు మధ్య మృగశిర కార్తెను సంధానకర్తగా భావిస్తారు. తొలకరి జల్లుల సమయంలో భూమిపై నుంచి వచ్చే మట్టి వాసన జీవరాశులన్నింటికి ఆనందం కలిగిస్తుంది. ఈ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండి మానవునిలో ఓజస్సు, తేజస్సు మృగశిరకార్తె అనంతరం అధికమవుతాయని జీవకుడనే పూర్వకాలం నాటి వైద్యుడు గ్రంథస్థం చేశాడు.

– చేపలకు భలే గిరాకీ –

మృగశిర రోజు చేపలను భుజిస్తే ఆరోగ్యానికి మంచిదని నమ్మకంతో ప్రజలు చేపల మార్కెట్‌లో చేపలను కొనుగోలు చేశారు. మృగశిర రోజు చేపలను అధిక రేట్లకు విక్రయిస్తారని ఆత్రుతతో ముందు రాత్రి చేపలను కొనుగోలు చేసుకుంటారు. ఆయా ప్రాంతాలనుండి మత్స్య విక్రయదారులు పెద్ద మొత్తంలో దిగుమతులు చేసి నగర వాసులకు విక్రయించనున్నారు. వాడవాడల్లో చేపల విక్రయ సండడి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. రవ్వలు,బొచ్చెలు,బంగారు తీగలు ఒక్క రేటు ఉండగా నల్ల చేపలైన కొర్రమేను చేపలకు అధిక రేట్లు పలుకుతున్నాయి. మాంసాహారులకు చేపలు తినాలని మక్కువను అసరా చేసుకోవడంతో వినియోగదారుల అవసరానికి తగ్గట్టుగా చేపలను విక్రయాలు చేస్తున్నారు. శనివారం మాంసం, చికెన్ విక్రయాలకు సహితం గిరాకీ పెరుగనున్నది.

# కార్పొరేట్ కళాశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలి

### కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డిఐఈవో రవిబాబుపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు పిడిఎస్‌యు వినతి



ఖమ్మం విద్యావిభాగం,జూన్ 7, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలోని అనుమతిలేకుండా యదేచ్ఛగా నడిపిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలల ఫీజుల దోపిడిని వెంటనే నియంత్రించాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్, ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌ల యాజమాన్యాలు ర్యాంక్‌ల పేరుతో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నా పట్టించుకోకుండా ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు విచ్చలవిడిగా ఏర్పడడానికి కారకులైన ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబుపై అదే విధంగా ఫీజుల దోపిడి నియంత్రణకు కోచింగ్ సెంటర్లు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కాలేజిలు, కోచింగ్ సెంటర్ల యాజమాన్యాల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారని ఈ కళాశాలలను ఖమ్మంజిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు పట్టించుకోపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో పర్మిషన్ లేని కొన్ని కాలేజి, కోచింగ్ సెంటర్లు, ఇంటర్మీడియట్, ఐఐటి నీట్ ఆకాడమీ కోచింగ్‌ల పేరుతో ఆశచూపి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు వారి తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్నో, ఈ టెక్నో, ఐఐటిల తోక పేర్లను తగిలించి బోర్డులను ఏర్పాటు చేసి యదేచ్ఛగా పర్మిషన్ లేకున్నా జిల్లాలో అడ్మిషన్లు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు కనుసన్నల్లో ఫీజుల దోపిడి కూడా నడుస్తున్నాయని ఆరోపించారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించడం కోసం టెస్టులు పెడుతూ అడ్మిషన్లు బహిరంగంగా నమోదు చేస్తున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు నమోదు చేసి విద్యాసంస్థల్లోనే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌ల అమ్మకాలు మొదలుపెట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజుల వివరాలను బోర్డులో ఏర్పాటు చేసి బహిరంగపర్చాలి కానీ జిల్లాలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్నారు. కాలేజ్ ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, బస్ ఫీజులు, హాస్టల్ ఫీజులు,ల్యాబ్ ఫీజులు, దోబీ ఫీజులతో పాటు రకరకాల ఫీజుల పేరుతో డబ్బులు దండుకుంటున్న కనీసం జిల్లా అధికారులు పట్టించుకొని దుస్థితి జిల్లాలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్ స్పందించి పర్మిషన్ లేకుండా ర్యాంకుల పేరుతో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై అనర్హత కలిగిన కొన్ని ప్రైవేట్ జూనియర్ కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు కరుణ్, నరేందర్, పాషా తదితర నాయకులు పాల్గొన్నారు.



## కన్నులపండుగగా రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా సాగి ంది. ఉదయమే పవిత్ర గోదావరి నది తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నది జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# అంతర్జాలంలో వింత వల

### -ఎస్బీఐ రివార్డు అంటూ బురిడి

### -లింక్ ఓపెన్ చేసే సరికి ఖాతాలోని నగదు మాయం

### -లభోధిభోమంటున్న బాధితులు




సారపాక, ప్రభాతవార్త : సైబర్ నేరగాళ్ళ ఆగడాలు రోజు రోజుకు శృతి మించిపోతున్నాయి. నిఘా నేత్రాలు అన్ని విధాల మోసాలను అరికట్టడానికి ఉచ్చు బిగించిన సరికొత్త టెక్నాలజీతో డబ్బులు కాజేస్తున్నారు. తాజాగా బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో, భద్రాచలంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు వినియోగదారులకు మొబైల్‌లోని వాట్సాప్ ఖాతాలో ఎస్బీఐ రివార్డ్స్ యాప్ అనే లింక్ వచ్చింది. ఆ లింక్‌పై మీ ఎస్బీఐ నెట్ బ్యాంకింగ్ రివార్డ్స్ పాయింట్లు రూ.9980 అని, దీని గడువు నేటితో ముగియనుందని, ఇప్పుడే ఎస్‌బిఐ రివార్డ్స్ యాప్ ఇన్‌స్టాల్ రీడీమ్ చేయండి, మీ ఖాతాలో నగదు డిపాజిట్ ద్వారా మీ రివార్డును క్లెయిమ్ చేయండి ధన్యవాదాలు -ఎస్‌బీఐ బృందం అంటూ మెసేజ్ వచ్చింది. దీంతో కొందరు వినియోగదారుడు లింక్‌ను ఓపెన్ చేసే సరికి క్షణాల్లో వారి ఖాతాలోని నగదు మాయం అయిం ది. దీంతో వినియోగదారులు విస్మయానికి గురయ్యారు. సారపాకలోని టెంట్‌హౌస్‌కు చెందిన ప్రేమ్‌కుమార్ రూ.17వేలు, కీర్తి (మెకానిక్ షాపు) సారపాక రూ.63వేలు, సంతోష్ (ఐటీసీ సూపర్‌వైజర్) వద్ద రూ.20వేలు, మోహన్‌రావు ఐటీసీ ఉద్యోగి రూ.8వేల నగదు మాయం అయ్యాయి. దీంతో వినియోగదారులు లభోధిభోమంటున్నారు. వారి బ్యాంకులను ఆశ్రయించి జరిగిన నష్టాన్ని వివరించగా ... ఇటువంటివి నమ్మవద్దని, బ్యాంకు నుంచి ఎటువంటి ఏపీకేలు గాని, మెసేజ్‌లు కానీ రావని, అవన్నీ సైబర్ నేరగాళ్ళు బ్యాంకుల పేరుతో డబ్బులు కాజేసేందుకు వేసే వింత వల అని బ్యాంకు తరుపున అధికారిక ప్రకటనలు సైతం వెలువడ్డాయని, అవగాహన సదస్సులు సైతం నిర్వహించడం జరిగిందని సంబంధిత బ్యాంకు మేనేజర్‌లు తెలియజేస్తున్నారు. దీంతో వినియోగదారుల దుస్థితి ఏం చేయాలో పాలుపోని స్థితికి చేరుకుంది. దీంతో సైబర్ క్రైం అధికారులను ఆశ్రయిస్తున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ అధికారులు**



**ఖమ్మం, జూన్ 7, ప్రభాతవార్త:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను చట్టాలను పటిష్టంగా అమలు పరచడానికి నిరంతరం కలం కార్మికులుగా పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థల్లో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి ఆధ్వర్యంలోశుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.సోమశేఖరశర్మను అదే విధంగా జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు వారి కార్యాలయాల్లో కలిసి వినతిపత్రాలు అందజే శారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు దృష్ట్యా నిర్విరా మంగా పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50శాతం ఫీజు రాయితీ కల్పిం చాలని కోరారు. ఈ సందర్భంగా విద్యా శాఖ అధికారులు స్పందిస్తూ జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50శాతం రాయితీ కల్పించేందుకు సాను కూలంగా స్పందించారు. అందుకు అవసరమైన సర్క్యులర్ జారీ చేస్తామని, ప్రైవేటు విద్యా సంస్థలు తక్షణమే జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలని ప్రైవేటు విద్యాసంస్థలకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, యూనియన్ జిల్లా నాయకులు శెట్టి రజనీకాంత్, మందుల ఉపేందర్, భాస్కర్, టిఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, షేక్ జానిపాషా, తిరుపతిరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కిగోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష ఆశోక్, మహిళా జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి, భారతి,ముత్యాల కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీని వాస్, నాగరాజు, పి.పానకాలరావు, బండి కు మార్, తోట గణేష్, అంతోటి శ్రీనివాస్, వెం కట కృష్ణారావు, యాదగిరి, అప్పారావు, ఇస్సం పల్లి వెంకటేశ్వర్లు, నగేష్, రవీందర్ పాల్గొన్నారు.

## మినీ గురుకులంలో బాలికల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

2024 -2025 విద్యా సంవత్సరానికిగాను తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం బాలికల విద్యాలయం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పినపాకలో 1వ తరగతిలో ప్రవేశాలకు, రెండవ తరగతి నుంచి 5వ తరగతిలో మిగిలిన బ్యాక్ లాగ్ సీట్ల కోసం ప్రవేశంకు అర్హత కలిగిన స్థానిక గిరిజన పినపాక మండలం యొక్క విద్యార్థినిలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని, స్థానిక విద్యార్థినిలు లేని యెడల సమీప మండలాల విద్యార్థినిలకు ప్రవేశంనకు, రెండవ ప్రాధాన్యత ఇవ్వబడునని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హత కలిగిన గిరిజన విద్యార్థినిలు వారి యొక్క ధరఖాస్తును ప్రధానోపాధ్యాయుకాలెచ మినీ గురుకులం పినపాక నందు సమర్పించాలని, ధరఖాస్తులను ఈ నెల 11వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవచ్చునని, ధరఖాస్తు చేయడానికి అభ్యర్థి రెండు పాస్‌ఫోటోలు, అభ్యర్థి సంతకం, ఆధార్‌కార్డ్, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్ పొందుపరచాలని ఆయన అన్నారు. దీనికి సంబంధించిన ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయుట జరుగునని, ఇట్టి పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం నందు (సీబీఎస్ఈ) సిలబస్‌లో విద్యాభోధన కలదని, 1వ తరగతిలో 30 సీట్లు, 5వ తరగతిలో ఒక సీటు కలదని, ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ వెంకటేశ్వరరాజు తెలిపారు.

## 16న ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో 5వ మహాసభను జయప్రదం చేయండి




**జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య**

**కార్పొరేషన్, జూన్ 7, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య శుక్రవారం అన్నారు. ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కమిటీ సమావేశం కామ్రేడ్ ములకలపల్లి లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జి.రామయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారులు ఉన్నటువంటి నరేంద్రమోడీ ప్రభుత్వం 46 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్టులో ఏర్పాటు చేయడం దుర్మార్గమైందని రాబోయే రోజుల్లో కార్మికులు, కార్మిక హక్కుల కొరకు పోరాటం చేయాలని వారన్నారు. ఈ సందర్భంగా సంస్థాగత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్య త్తులో సంఘం అబివృద్ధి కోసం కార్యక్ర మాలను బలోపేతం చేసుకోవడానికి ఐఎఫ్ టియు ఖమ్మం ఏరియా ఐదో మహాసభ జూన్ 16న ఆదివారం నాడు రామ నర్స య్య విజ్ఞానకేంద్రంలో మహాసభ నిర్వహి స్తున్నామని వారు తెలిపారు. కావున అసం ఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మి కులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్ టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కె.శ్రీని వాసు, నాయకులు పేరబోయిన వెంకన్న, అమర్లపూడి అప్పారావు, బొమ్మ కంటి రమే ష్, జలగం రాంబాబు, జెట్టి గురవయ్య దా స్, రాంమూర్తి శోభన్, రజ బల్లి వెంకన్న, నాగరాజు, పుల్లారావు పాల్గొన్నారు.

## యాజమానులు ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే జరిమానా





**కార్పొరేషన్, జూన్ 7, ప్రభాతవార్త:** ఖమ్మం మున్సిపల్ పరిధిలో పలు డివిజన్లలో ఖాళీస్థలాలను శుభ్రం చేసుకొనే బాధ్యత యాజమానులదేనని ఖమ్మం మున్సిపల్ అధికారులు తెలిపారు. యాజమానులు ఓపెన్ ప్లాట్స్‌లో చెత్త ఉన్నచో ఆ ప్లాట్ అన్నింటిని శుభ్రపర్చుకోవాల్సిందిగా ఒకసారి చెప్పడం జరిగింది. అయినా శుభ్రపర్చుకొని వారికి నోటిసులు జారి చేస్తామని మున్సిపల్ అదికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నోటిస్ వచ్చాక ప్లాట్ శుభ్రపర్చుకొని యాజమానులకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## నేడే జాతీయ లోక్ అదాలత్

**ఖమ్మం లీగల్, జూన్ 7, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఆదేశానుసారం నేడే జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల కేసులను రాజీ చేసుకునేందుకు ఎటువంటి రుసుము ఉండదని కోర్టు ఫీజు సైతం తిరిగి చెల్లిస్తారని అప్పీల్ అవకాశం లేని శాశ్వత అంతిమ పరిష్కారం లభిస్తుందని దీని వలన సమయం డబ్బు ఆదా అవుతుందని ఇరు పార్టీలు రాజీపడిన యెడల గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి గొడవలు జరగకుండా మంచి వాతావరణంలో జీవించే అవకాశం ఉందని లోక్ అదాలత్ రాజీ పడడం ద్వారా ఇరుపక్షాల విజయం సాధించినట్లేనని అన్నారు. లోక్ అదాలత్ నిర్వహించడానికి ఖమ్మంలో 7, సత్తుపల్లి 3, మధిర 1, లోకా అదాలత్ బెంచ్‌లను కక్షిదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లోక్ అదాలత్ రాజిపడదగిన అన్ని క్రిమినల్ కేసులను, మోటర్ వాహన ప్రమాద కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మనోవర్తి, గృహహింస తదితర కుటుంబ కలహాల కేసులు అన్నీ రకాల సివిల్ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. సైబర్‌క్రైమ్ కేసులకు సంబంధించి రూపాయలు 25వేల లోపు కేసులు మాత్రమే లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని, అంతేగాక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కరోనా సమయంలో పెట్టిన కేసులు, ట్రాఫిక్ చలానా కేసులు, బ్యాంకు సంబంధించిన కేసులు, శ్రీరామ్ ఫైనాన్స్, మైక్రో ఫైనాన్స్ సంస్థలు కేసులు, బ్యాంకు రుణ గ్రహీతల కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు, పరిష్కరించుకోవచ్చని, సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయస్థానంలో ఉన్న పెండింగ్ కేసులను కూడా సుప్రీంకోర్టు ఆదేశానుసారంగా ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో కక్షిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాజీపడడం ద్వారా శాశ్వత అంతిమ పరిష్కారం పొందడమే కాకుండా కక్షిదారులు విలువైన సమయం, డబ్బు సైతం ఆదావుతుందని అన్నారు.

## నేడు ఖమ్మంలో 32మంది గాయకులచే సుదీర్ఘ గాన లహరి

**ఖమ్మం కల్చరల్, జూన్ 7, ప్రభాతవార్త:**



సాయిశ్రీ డెవలపర్స్ కన్‌స్ట్రక్షన్స్ వారి సౌజన్యంతో స్వర మధురిమ కల్చరల్ ఈవెంట్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో జూన్ 8న శనివారం ఉదయం 10గంటల నుండి తెలుగు, హిందీ చలనచిత్ర రంగ అగ్రశేణి సినీ తారాగణం నటించిన సుమారు 400 పాటల మధుర గీతాలతో జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ 2023లో జరిగిన 30గంటల రికార్డ్‌ను అదిగమిస్తూ నూతనంగా 32గంటల నిర్విరామంగా 32మంది గాయకులచే పాటల కార్యక్రమం సుదీర్ఘ గాన లహరి వంజా మాలతీ, నాయుడుచే నిర్వహిస్తున్నామని అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ తెలిపారు. ఈ సభా కార్యక్రమం ఆదివారం రాత్రి 8.00గంటలకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం, భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం, హైద్రాబాద్, వరంగల్, విజయవాడ, నర్సాపూర్, కరీంనగర్, ఒంగోలు, కాకినాడ, గుంటూరు, ఏలూరు, కడప, కరీంనగర్, చిత్తూరు, నెల్లూరు తదితర జిల్లాల నుండి గాయని గాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటారని సీనియర్ గాయకులు వి.వి.రెడ్డి అన్నారు.




## రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద వరదనీరు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పీకేఓసీ-2, కేపీయూజీ మైన్‌ల ప్రధాన రహదారిలోని రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద వరదనీరు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో విలేకరులతో మాట్లాడారు. అండర్‌బ్రిడ్జి వరదనీరు మళ్లించేందుకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలంలో పీకేఓసీ-2 నూతన సైట్‌ఆఫీస్, కేపీయూజీ మైన్‌కు వెళ్లాలంటే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, అండర్‌బ్రిడ్జి వద్ద భారీగా వరదనీరు ప్రవహిస్తుందన్నారు. డ్యూటీలకు వెళ్లే కార్మికుల వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. ఇటీవల భారీ వర్షం



కురవడంతో పెద్దఎత్తున బ్రిడ్జి కింద నీరు చేరి ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడ్డారన్నారు. వర్షం తగ్గినప్పటికీ అంతా బురదమయం అవుతుందన్నారు. కూనవరం రైల్వే గేటు నుంచి నూతన రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు మణుగూరు ఏరియా అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఏరియా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**-జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి అబ్దుల్‌బేగం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :*



నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి అబ్దుల్‌బేగం అన్నారు. ఆమె శుక్రవారం మణుగూరు సబ్‌డివిజన్‌లో వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అన్నిరికార్డులు పరిశీలించారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలకు సంబంధించిన అన్నిరికార్డులు సక్రమంగా ఉండాలని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే పోలీస్ కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వ్యవసాయ అధికారి రామశివరావు, కరకగూడెం వ్యవసాయ అధికారి చటర్జీ తదితరులు పాల్గొన్నారు.

## సఖీ బియ్యం వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :*



మణుగూరు మండలం పీకే-1 సెంటర్‌కు చెందిన రొండ వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందడంతో శుక్రవారం సఖీ జాతీయ మహిళా మండలి చైర్మన్ అండ్ ఫౌండర్ నరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50కేజీల బియ్యం వితరణగా అందజేశారు. సఖీ జాతీయ మహిళా మండలి సభ్యులు పూజారి జ్యోతి, స్వరూప, స్వర్ణలత, సుజాత, మంగ, లక్ష్మిబాయి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

**- డోర్‌టూడోర్ క్యాంపెన్‌లో టీచర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :*

మణుగూరు మండలం కూనవరం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరాహుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా డోర్‌టూడోర్ క్యాంపెన్ నిర్వహించారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలతో పాటు విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ప్రమీల, ఉపాధ్యాయులు సారయ్య, రత్నకుమార్, ఆదినారాయణ, కృష్ణకుమారి, చాయాదేవి, క్లస్టర్ హెల్త్ ఆఫీసర్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ వీరాకుమారి తదితరులు పాల్గొన్నారు.




## పలువురిని పరామర్శించిన రెడ్డి సంక్షేమసమాఖ్య నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :*



మణుగూరు మండలం సాంబాయిగూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు రెడ్డి కులస్తులను మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు పరామర్శించారు. సాంబాయిగూడెం గ్రామానికి చెందిన జంబూల రాఘవరెడ్డి పక్షవాతంతో అదే గ్రామానికి చెందిన పసునూరి రాధమ్మ, నర్సమ్మలు అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీవీకాలనీలో పోలీస్ కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, గతంలో ఏర్పాటుచేసిన పోలీస్ కంట్రోల్‌రూమ్‌ను పునరుద్ధరించి సిబ్బందిని నియమించాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల పీవీకాలనీలో వరుస దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డిని కలిసి పోలీస్ కంట్రోల్‌రూమ్‌ను పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఏరియాలో సుమారు 2600మంది కార్మికులు పనిచేస్తున్నారని, సుమారు 2వేల మంది పీవీకాలనీలోనే నివాసముంటున్నారని, కాలనీల్లో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించాలని, గతంలో ఏర్పాటుచేసిన పోలీస్‌కంట్రోల్‌రూమ్ వద్ద సిబ్బందిని నియమించాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సమాత్రమే చేయాలి

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డా.కారం మధు శుక్రవారం మండలంలోని గ్రామీణ వైద్యులతో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆర్ఎంపీ,ఏపీఎంపీలు కేవలం ఫస్ట్ ఏయిడ్ మాత్రమే చేయాలని అర్హతకు మించి వైద్యం చేయకూడదన్నారు. వర్షాకాలం సమీపించడంతో సీజనల్ వ్యాదుల ప్రబలే అవకాశం ఉందని తమ వద్దకు వచ్చిన వారికి సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. జ్వరం,దగ్గుతో వచ్చిన వారికి ప్రథమ చికిత్స అందించి ప్రభుత్వాసుపత్రికి పంపించాలని సూచించారు. మండలంలోని గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించిన పట్టభద్రులకు కృతజ్ఞతలు

*అశ్వాపురం,జూన్07,ప్రభాతవార్త.*



నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను గెలిపించిన మండల పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య కృతజ్ఞతలు తెలిపారు. తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషిచేసిన సీపీఐ సీపీఎం టిడిపి టీజేఎస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు .మల్లన్న గెలుపును జీర్ణించుకోలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఓట్ల లెక్కింపులో అధికారులపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*అశ్వాపురం,జూన్07,ప్రభాతవార్త.*

అశ్వాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో నేడు(శనివారం)ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 12గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులు వినియోగదారులు మరమ్మతుల ప్రాధాన్యతను గుర్తించి సహకరించాలని కోరారు.

## జీలుగులు అందుబాటులో ఉంచాలి

*నెల్లికుదురు, జూన్ 7, ప్రభాతవార్త*

మండలంలో రైతులకు జీలుగ విత్తనాల కొరత ఉన్నందున ఏలాంటి కొరతలేకుండ అందుబాటులో ఉంచాలని మండలంలోని నైనాల గ్రామానికి చెందిన రైతు దండంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండలంలో జీలుగులు కొరత ఉందని, రైతులకు సరిపడే విదంగా జీలుగ విత్తనాలు అంటుబాటులో లేకపోవడంతో ఇబ్బందలకు గురౌతున్నామని, మొదటి దఫవచ్చిన జీలుగ విత్తనాలు అయిపోయాయాని సంబంధిత పర్టిలైజర్ షాపుల నిర్వహాకులు అంటున్నారని, అధికారులు స్పందించి రైతులకు సరిపడే విదంగా జీలుగ విత్తనాలతోపాటు, పంటల సాగు విత్తనాలు పత్తి, మిరుప, వరి వంటి విత్తనాలు కొరతలేకుండా చూడాలని కోరారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మీక తనిఖీ

*ఇనుగుర్తి, జూన్ 7, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను జిల్లా వైద్యాధికారిని కళవతిబాయి శుక్రవారం ఆకస్మీక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసత్రికి సంబందించిన పలు రికార్డులను పరిశీలించి సహాజ ప్రసవాలు ఎక్కువగా అయ్యే విదంగా చూడాలని, ప్రస్తుతం వర్షాకాల సీజన్ ఐనందున ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, నీరు నిల్వ ఉండకుండ చూసుకునే విదంగా ప్రజలకు అవగాహాణ కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. విదులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహిరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యుటి డిఎంఅండ్‌ఎచ్‌ఓ కె ప్రసాద్, డిపిఎచ్‌ఎస్‌కె మంగమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సమిష్టితోనే అభివృద్ధి సాధ్యం

### -పెండెం శివానంద్ మార్కండేయనగర్ డెవలప్మెంట్ సొసైటి అధ్యక్షులు

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త



సమిష్టితోనే అభివృద్ధి సాధ్యపడుతుందని మార్కండేయనగర్ డెవలప్మెంట్ సొసైటి అధ్యక్షులు పెండెం శివానంద్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని మార్కండేయ నగర్ డెవలప్మెంట్ సొసైటి వార్షిక ఆధాయం రెండు లక్షల ముప్పై రెండు వేల మూడువందల రూపాయలు (2,32,300), పురుషుల పొదుపు సంఘం ద్వారా అరవై వేల(60,000) లాభం ఆర్జించిందని అధ్యక్షులు పెండెం శివానంద్ అన్నారు. మార్కండేయ కాలనీలోని చిటీలు, ఇతర ఆధాయముల ద్వారా ఆదాయం సమకూరినట్లు తెలిపారు. మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ సొసైటి అభివృద్ధికి సహకరించిన అధ్యక్షులు బాల్నె సర్వేషంకు ధన్యవాదాలు తెలిపారు. సొసైటి బాధ్యుల సహకారంతోనే సమిష్టిగా పనిచేయడం వల్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధికి సహకరించిన సొసైటి బాధ్యులు బాల్నె సుభాష్, కూరపాటి మాణిక్యరావు, ఆడెపు కొమ్మాలు, జడల శ్రీనివాస్, కూచన రవీందర్, కూచన ప్రసాద్, గొల్లపల్లి మల్లేషం, అడ్డగట్ల రవి, మాటేటి శ్రీధర్, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బడిఈడు పిల్లలు బడిలో చేర్పించాలి

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త



బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించి ఉత్తమ విద్యను అందించాలని జిల్లా ప్రజాపరిషత్ బాలుర హైస్కూల్ ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ద్వారకపేట రోడ్డు 19వ వార్డు, 50వ వార్డు మంది పిల్లలకు ప్రభుత్వ స్కూల్ గురించి క్యాన్వాసింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్.రమేష్కుమార్, చానా ఉమమహేశ్వరి, డి.రమేష్, ఆబేదాతంసం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త

మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన కుండె సమ్మక్క శుక్రవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ గ్రామానికి చేరుకోగా మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో కుండె కుమారస్వామి, నన్నెబోయిన రమేష్, బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య, మధుసూదన్రెడ్డి, నర్సయ్యగౌడ్, కోరె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ



అన్నపురెడ్డిపల్లి, జూన్ 07, ప్రభాతవార్త

మండలంలోని పలు ఎరువులు, విత్తన దుకాణాలను శుక్రవారం ఇంటర్నల్ స్క్వాడ్ అధికారితాతారావు తనిఖీ చేశారు. దుకాణాలలోని రిజిస్టర్లను, బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైతులు లూజు విత్తనాలను కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చేసిన ప్రతిసారీ బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టప్రకారం చర్యలు తప్పవనిహెచ్చరించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ భూసారాన్ని పెంచేందుకు సేంద్రియ ఎరువులనుఉపయోగించాలని, పంట దిగుబడికి చేపట్టవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈయన వెంట మండల వ్యవసాయాధికారి అనూష, ఏఇఓ ప్రశాంత్లు ఉన్నారు.

## నీట్ విద్యార్థులను అభినందించిన జారే



అన్నపురెడ్డిపల్లి, జూన్ 07, ప్రభాతవార్త

ఇటీవల విడుదలయిన వైద్యవిద్య ప్రవేశ పరీక్ష (నీట్) ఫలితాలలో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన మండలానికి చెందిన విద్యార్థులను శుక్రవారం స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణఅభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పద్మ-శ్రీకృష్ణ దంపతుల ఇద్దరు చిన్నారులు హిమవర్షిణి, లక్ష్మణ్ సాహిత్లు జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలుసాధించటం హర్షించదగ్గ విషయమన్నారు. వైద్య వృత్తి ఎంతో గొప్పదని, ఏజన్సీ ప్రాంతాలలో ఎంతో మంది సరైనవైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని, వైద్య విద్య పూర్తి చేసి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనిఆకాంక్షించారు. జారే వెంట కాంగ్రేస్పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని,వాలంటరీ రిటైర్మెంట్ వాళ్లకి కూడా బెనిఫిట్స్ వర్తింపజేయాలని కోరుతూ మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణని కోరడం జరిగింది.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో సచివాలయంలో ఐసిడిఎస్ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.1975లో ఐసిడిఎస్ ప్రారంభమైనప్పటి నుండి సదీర్ఘ కాలంగా సేవలు అందించి రిటైర్ అవుతున్న టీచర్స్కి లక్ష రూపాయలు ఆయాకు 50వేలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించడంపై టీచర్లు ఆందోళన చెందుతున్నారని,చాలీచాలని వేతనాలతో ఇన్నాళ్లు సేవలందించి వృద్ధాప్యంలో చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడవలసి వస్తుంది కాబట్టి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని,వేతనంలో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది.అంతేకాకుండా అనేక రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఉద్యోగానికి రాజీనామా చేసిన వారికి కూడా బెనిఫిట్స్ కల్పించాలని కోరారు.రాష్ట్రంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా నడపాలని,ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని,జనాభా ప్రాతిపదికన అదనపు టీచర్లను నియమించాలని ,పెండింగ్ ఏరియర్స్,పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వినతి పత్రం అందించారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## క్రీడలు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయి : జీఎం



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త7:

క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసంతోపాటు,వేరువేరు ప్రాంతాలకు చెందిన పరిచయం లేని కొత్త వ్యక్తుల మధ్య స్నేహ సంబంధాన్ని పెంపోందిస్తాయానిఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు.జీఎం ఆదేసానుసారం శుక్రవారం సింగరేణి 24 ఏరియా గ్రౌండ్నందు డీవైజీఎం పర్సన్ మోహన్రావు అధ్వర్యంలోఇల్లందు ప్రెస్క్లబ్ సింగరేణి అధికారులతో ఫ్రెండ్లీ క్రికేట్ మ్యాచ్ నిర్వహించారు.ఈ మ్యాచ్లో ప్రెస్క్లబ్



జట్టుపై సింగరేణి జట్టు విజయం సాధించింది.అనంతరంవైసీఓఏ క్లబ్ నందు నిర్వహించిన ఆత్మీయసమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న జీఎం సంస్థ అభివృద్దిలో స్థానిక అధికారుల,జర్నలిస్టుల,స్థానిక ప్రజల సహకారంపై చర్చించారు.ఏ ప్రాంతంలోనైన ఒక సంస్థ అభివృద్ధి జరిగి అప్రాంతం అభివృద్ధి చెందాలంటే కచ్చితంగ స్థానికంగా ఉన్న అన్ని వర్గాల ప్రజల సహకారంఅవసరమన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు మల్లయ్య,ధనుంజయ్రెడ్డి,మోహన్రావు,అంజిరెడ్డి,కేటిసీ పీఓ శ్రీనివాస్,నాగేశ్వరరావు,యునియన్నాయకులు సారయ్య, వెంకటేశ్వర్లు,ప్రెస్క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐటీఎఫ్ కరపత్రాల ఆవిష్కరణ



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త6

కొత్తగూడెంలో ఈ నెల 9న నిర్వహించే ఆల్ ఇండియా ట్రైబల్ వెల్ఫేర్ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం మండలంలోని వేములవాడ,ధనియాలపాడు తదితర గ్రామాల్లో ఆవిష్కరించి సదస్సును విజయవంతం చేయాలని ప్రచారం చేశారు.ఈ సందర్భంగ ఆల్ ఇండియా ట్రైబల్ వెల్ఫేర్ ఫొరంనాయకురాలు కల్తీ సుభద్ర మాట్లాడుతూ,ఆదివాసీల సంపదైన అడవిని ఆదివాసీలకు కాకుండ కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతుందని దీన్ని అడ్డుకోవాలంటే ఆదివాసీల ఐక్యత తప్పనిసరి అన్నారు.ఆడవుల్లోని విలువైన సంపదను దోచుకునేందుకు కుట్ర జరుగుతుందన్నారు.ఇందులోభాగంగ మోడి ప్రభుత్వం చత్తీస్గడ్,ఒడిస్సా,బిహార్,జార్ఖండ్ రాష్ట్ర అడవుల నుంచి ఆడవిబిడ్డలైన ఆదివాసీలను తరిమివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు.దీన్ని అడ్డుకునేందుకు ఆదివాసీలందు ఐక్యంకంగా ఉండాలన్నారు.

## బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలి



**అశ్వారావుపేట టౌన్, జూన్ 7 ప్రభాతవార్త:**
బడిఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని అందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బడిబాట మండల స్థాయి సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. 6వ తేదీ నుండి 19వ తేదీ వరకూ ప్రతీ రోజు ప్రతీ హేబిటేషన్‌లోనూ బడిబాట కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకెపి విఓలు, ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు కార్యక్రమాలను సమన్వయంతో జరపాలన్నారు. కాంప్లెక్స్‌లకు ప్రధానోపాధ్యాయులు ప్రతీరోజు నివేదికలను పంపాలని తెలిపారు. అనంతరం మండల నోడల్ అధికారి ప్రసాదరావు బడిబాట షెడ్యూల్‌ను వివరించారు. ఐకెపి ఎపిఎం వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు తెరిచేనాటికి యూనిఫాం అందించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవారు ముద్రించిన బడిబాట కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు, ఐకెపి సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## గండుడులపల్లిలో వైద్య శిబిరం



**దమ్మపేట,ఏజెన్సీ,జూన్,7,ప్రభాతవార్త**
;మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం పట్వారిగూడెం పిఎచ్‌సి డాక్టార్ దివాకర్ అధ్యర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరం సర్వేను నిర్వహించారు. అలాగే వర్షకాలంలో ఎటువంటి జాగ్రతలు తీసుకోవలో గ్రామ ప్రజలకు వివరించారు. విషజ్వరాలు, డేంగు వంటి వ్యాదులు ప్రభలకుండా కాలువలో, టైర్లలో మురుగు నీరు నిల్వలేకుండా చూడలని, ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమన్ని నిర్వహించాలని, దోమలు పెరగకుండా చర్యలు చేపట్టలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఇఒ. సత్యనారాయణ, ఎచ్ ఎస్ బషీరుద్దీన్, హరిజ, దేవి, అశ వర్కర్లు పాల్గోన్నారు.

## దమ్మపేటలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట



**దమ్మపేట,ఏజెన్సీ,జూన్,7,ప్రభాతవార్త ;**
ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమన్ని దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుక్రవారం ప్రారంభించారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని అర్బన్‌కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యలను వివరిస్తూ తల్లితండ్రులకు, విద్యార్దులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అరవ తరగతిలో 8మంది విద్యార్దులను, ప్రవేటు పాఠశాలల నుండి తోమ్మిదవ తరగతిలో ఒకవిద్యార్దినికు అడ్మిషన్లు చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ మస్తాన్ అలి, ఎం. బాస్కరాచారి, పి. ఎస్. ఆర్. అంజనేయులు, విద్యార్దిని, విద్యార్దులు, తల్లిదండ్రులు, అర్బన్ కాలనీ ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## వ్యవసాయ కళాశాలలో ముగిసిన ఆన్‌లైన్ శిక్షణా



**అశ్వారావుపేట రూరల్, జూన్ 7 ప్రభాతవార్త:**
స్థానిక వ్యవసాయ కళాశాలలో విస్తరణ విభాగం వారు మూడు రోజుల పాటు నిర్వహిసు ్తన్న ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ వ్యాపార అంశాలపై దేశంలోని వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు నిపుణులు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ విస్తరణా విభాగంలో పేరుగాంచిన సంస్థ మేనేజ్ ( నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌న్షన్ మానేజ్‌మెంట్) వారి సౌజన్యంతో స్థానిక వ్యవసాయ కళాశాలలోని డాక్టర్ టి శ్రావణ్ కుమార్ నిర్వహించారు. ఈ ముగింపు సభలో ముఖ్య అతిథిగా సెంటర్ ఫర్ జెండర్ స్టడీస్ సంస్థకు డిప్యూటి డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ వినీత్ కుమారి పాల్గొన్నారు. ఇదే తరహా కార్యక్రమాలు ఇంకా వ్యవసాయ కళాశాలలో ఎన్నో జరిపి కళాశాల కీర్తిని పెంపొందించాలని అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ అభిప్రాయపడ్డారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎఐపికెఎస్ ధర్నా



**అశ్వారావుపేట రూరల్, జూన్ 7 ప్రభాతవార్త:**
రైతాంగ సమస్యలపై అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం (ఎఐపికెఎస్) ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ వ్యవసాయానికి సిద్ధమౌతున్నారని కాని విత్తనాలు కేవలం జనుము, జీలుగు మాత్రమే ప్రభుత్వం పంపిణీకి సిద్ధం చేసిదన్నారు. జనుము విత్తనాలతో పాటు అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు 50శాతం సబ్సిడీతో అందజేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట శక్తులకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగాన్ని నాశనం చేయడానికి ఉన్న సబ్సిడీలు రద్దు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సర్వరోగ నివారిణిగా రైతుబంధు చూపించి రైతులను మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని, వ్యవసాయ ఉత్పత్తి సాధనలు, మినీ ట్రాక్టర్స్ 50శాతం సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, ధర్మల శ్రీరాములు, కంగాల భూలక్ష్మి, కారం మల్లేష్, గొంది లక్ష్మణ్‌రావు, కంగాల గోవింద్‌రావు, ధర్మల రాంబాబు, సోడెం మల్లేష్, వాసం జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**అశ్వారావుపేట రూరల్, జూన్ 7 ప్రభాతవార్త:**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో వ వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పూజ్యశ్రీ మాధవన్ జీ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి అనూష తెలిపారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎస్ఎస్‌సిలో ఉత్తీర్ణులై టిఎస్ పాలిసెట్ వ్రాసి ర్యాంక్ పొంది ఉండాలని కావున అర్హులైన విద్యార్థులు 26.06.2024 తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## నాచారంలో కోమటి వెంకయ్య 12వ వర్ధంతి



**దమ్మపేట, జూన్ 7 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నాచారం గ్రామంలో సిపిఎం నాయకులు, కామ్రేడ్ కోమటి వెంకయ్య 12వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య స్మారక స్థూపం వద్ద యంద్రాతి అప్పారావు పార్టీ జెండాను ఎగుర వేయగా జిల్లా కమిటి సభ్యులు పిట్టల అర్జున్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ అమరజీవి కోమటి వెంకయ్య కమ్యునిష్టు మార్క్సిస్టు పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి కడవరకూ ఎర్రజెండా మోసారని అన్నారు. ఈ ప్రాంతంలో జమీందారులు, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పేద ప్రజల తరపున, వ్యవసాయ కార్మికులు, రైతులు, దళిత గిరిజనుల తరుపన పోరాటాలు జరిపి వారి సమస్యల పరిష్కారంకు కృషిచేశారని అన్నారు. ఈ ప్రాంతంలో మార్క్సిస్టు పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని ఆయన ఆశయాల సాధనకు కృషిచేయాలని అన్నారు. వీరి కుమారుడు రాష్టకమిటి సభ్యులుగా హైదరాబాద్‌లో పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొడ్డ లక్ష్మినారాయణ, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, కుటుంబరావు, సూర్యనారాయణ, రామ్‌మోహన్‌రావు, వెంకయ్య కుమారుడు కోమటి రంగయ్య, వెంకటేశ్వరావు, జగన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో జయశంకర్ బడిబాట



**దమ్మపేట, జూన్ 7 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నాచారం గ్రామంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సిబ్బంది గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి బడిబయట విద్యార్థులను గుర్తించారు. డోర్ టు డోర్ నిర్వహించిన సర్వేలో 5+ విద్యార్థులు, 6వ తరగతి నుండి 10వ తరగతిలో విద్యార్థులను మరియు



ప్రైవేట్ పాఠశాల నుండి విద్యార్థిని అడ్మిషన్‌లు చేయించారు. ప్రభుత్వ పాఠశాలలో అందజేస్తున్న సౌకర్యాలను ర్యాలీలో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె సురేష్‌కుమార్, ఎంపిడిఓ రవీంద్రనాద్ రెడ్డి, ఎంఇఓ కీసరి లక్ష్మి, ఎపిఎం నాగేశ్వరరావు, హైస్కూల్ హెచ్‌ఎం జగపతి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకుంటాం: డాక్టర్ కాపా

__వైరా, జూన్07,ప్రభాతవార్త:__

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధి కోసం మహిళలకు పేదలను ఎల్లవేళలా వివిధ రకాలుగా తోడ్పాటు ఇవ్వడంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా చేయూతనందిస్తుందని డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు గత 18 సంవత్సరాలుగా నిర్వహించామని అనాధలను, అభాగ్యులను నిరుపేద కుటుంబాలను, నిరుపేద విద్యార్థులను ఆదుకున్నామని విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం కూడా అందించామని తెలిపారు. లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన లయన్ కొమిరిశెట్టి శ్రీధర్ ఇంటి వద్ద కొమిరిశెట్టి శ్రీధర్, పుష్పావతి ధాతృత్వంతో జింకలగూడెంకు చెందిన నిరుపేద మహిళకు జీవనోపాధి నిమిత్తం కుట్టుమిషన్ అందజేస్తూ ఆయన మాట్లాడుతూ అనేక మంది జీవనోపాధి కోసం కుట్టుమిషన్‌లు అభాగ్యులకు నిత్యవసర సరుకులు అందించి ఆదుకున్నామని తెలిపారు. అనంతరం ముగ్గురు



నిరుపేద మహిళలకు, నిరుపేద వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొమిరిశెట్టి శ్రీధర్, పుష్పావతి, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, జవ్వాజి కృష్ణతేజ, సింధు, యక్షిత్‌సౌర్య, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు, నూకల శ్రీనివాసరావు, మరికంటి రాంగోపాల్, వజినేపల్లి చక్రవరినత, కాటేపల్లి రామకృష్ణ, కాటేపల్లి ఉపేందర్‌రావు, విజయ, నాగణి, సునీత, నాళ్ళ గంగాధర్, గంజి ఉపేందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## శ్రీరామ తాతయ్యకు అభినందన తెలియజేసిన జిల్లా ఆర్యవైశ్య సంఘం



__వైరా, జూన్07,ప్రభాతవార్త:__

జగ్గయ్యపేట శాసనసభ్యులుగా గెలుపొందిన శ్రీరామ తాతయ్యను ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అభినందన తెలియజేసింది. జగ్గయ్యపేటలోని తన స్వగృహంలో శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, కోశాధికారి నూకల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చారుగొండ వెంకటలక్ష్మి, నర్సింహారావు, ఉపాధ్యక్షులు కురువెళ్ల కృష్ణ, జిల్లా మెంబర్‌షిప్ చైరనమన్ నూకల ప్రసాదరావు, వంగవీటి రాజశేఖర్, కాజా కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లిలో బడిబాట ర్యాలీ



__కారేపల్లి, జూన్ 7,, ప్రభాతవార్త :__

సింగరేణి మండలం పోలంపల్లి గ్రామంలో శుక్రవారం బడిబాట ర్యాలీ నిర్వహించార. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటలో భాగంగా పోలంపల్లి గ్రామంలో ర్యాలీతో బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలో వీధి వీధి తిరుగుతూ, పిల్లల తల్లిదండ్రులను కోరుతూ బడిబాట ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా హెచ్ఎం వీరు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా బడిబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగాన ప్రభుత్వ పాఠశాల ఉండే విధంగా చర్యలు తీసుకొని పేద, మధ్య తరగతి తల్లిదండ్రులపై ఆర్థికభారం పడకుండా చూసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు దీంతో పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులు బడిబాట పట్టారు. ప్రైవేట్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి, అంగన్వాడి ఆయా శ్రీలత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి ఫ్యాన్లు బహుకరణ



__కారేపల్లి, జూన్ 7, ప్రభాతవార్త :__

కారేపల్లి లో గల సాయిబాబా ఆలయానికి శుక్రవారం స్థానిక వ్యాపారి ఓరుగంటి రంగనాథ్ ఫ్యాన్లను బహుకరించారు. భక్తుల సౌకర్యార్థం సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసేందుకు 6 వేల రూపాయల విలువైన నాలుగు ఫ్యాన్లను ఆలయ అర్యకులు నాగసాయి శర్మకు ఓరుగంటి రంగనాథ్ అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, భక్త మండలి వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని కోరారు. ఆలయానికి ఫ్యాన్లను బహుకరించిన ఓరుగంటి రంగనాథ్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు.

## ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

__కారేపల్లి, జూన్ 7, ప్రభాతవార్త :__

ఎన్నికల ప్రక్రియ ముగిసిన క్రమంలో ప్రభుత్వాలు ప్రజా పాలన వైపు దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నేత భూక్య వీరభద్రం అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి లో శుక్రవారం మండల కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికలు ముగిశాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు. సిపిఎం సింగరేణి మండల కమిటీ సమావేశం తలారి దేవ ప్రకాష్ అద్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ ఎన్నాకలలో అధికార ప్రతిపక్షాలు గెలుపే లక్ష్యంగా విమర్శలు ప్రతివిమర్శలు ఎత్తుగడలు వ్యూహ రచనలు చేశాయని ప్రజలు ఓట్ల ద్వారా ఎన్నికల తీర్పు ఇచ్చారన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై దృష్టి సారిస్తూ 420 హామీలను అమలు చేయాలని పోడు సమస్యను పరిష్కరించాలని, రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల ధరలు అందుబాటులోకి తీసుకొచ్చి, ఉచితంగా అందజేయాలని తెలిపారు బ్యాంకు రుణాలురైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, అన్నారు పక్కా ఇండ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని, భూక్య వీరభద్ర డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిష్కరించకపోతే ప్రజలను కదిలించి ప్రజా ఉద్యమాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని లేనియెడల ఎన్నికల్లో బిజెపనికి ఎదురైన సమస్య భమిష్యత్తులో కాంగ్రెస్కు ఎదురవుతుందని అందుకోసం రాష్ట్రానికి రావలసిన నిధుల కోసం కేంద్రంపై ఉద్యమ బావుట ఎగిరేయాలని పేర్కొన్నారు. మండల కమిటీ, శాఖ కార్యదర్శిల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి నరేంద్ర, నాయకులు వజ్రామారావు, రేగళ్ల మంగయ్య, దాసరి మల్లయ్య, పండగ కొండయ్య, సూరబాక ధనమ్మ, గుర్రం వెంకన్న యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, సురబాక సర్వయ్య, బానోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీ నుండి ద్వితీయ వార్షికోత్సవాలు



__కారేపలి, జూన్ 7, ప్రభాతవార్త :__

సింగరేణి మండలం సీతారాంపురం పంచాయతీ కొత్తూరు తండా గ్రామంలో గల సీతారామ చంద్ర దేవాలయం నందు నిర్వహించే ద్వితీయ వార్షికోత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను వైరాలో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ శుక్రవారం ఆవిష్కరించారు వార్షికోత్సవ వేడుకలు వార్షికోత్సవాల్లో భాగంగా ఈ నెల 10వ తేదీన 08.00 గం.లకు మంగళవాయిధ్యములతో తోరణములు, విశ్వక్షేన పూజ, పుణ్యావాచనము, రక్షాధారణ, మండపారాధన, మూలవరులకు ఉత్సవమూర్తులకు పంచామృత ఫలరసాభిషేకము పుష్పాలంకరణ, తీర్థప్రసాధ వినియోగము. విశ్వక్షేన పూజ, అఖండదీపస్థాపన, మృత్సంగ్రహణము, అంకురారోపన, ధ్వజారోహణము, అగ్ని ప్రతిష్టాపన, రామనామ హోమము, సంతాన గరుడ ప్రసాదం, తీర్థ ప్రసాద వినియోగము నిర్వహిస్తారని కమిటీ సహ్యులు తెలిపారు. అదేవిధంగా 11వ తేదీన ఉ. 7.00 గం.లకు విశ్వక్షేన పూజ పంచగవ్య ఆరాధన, ప్రాశన, కుంభార్చన (నిత్య హోమమ), ధ్వజ అమరోహణము, పూర్ణాహుతి ( కుంభస్యబింబే ఆవాహన కళావాహన ), అర్చన, అభిజిత్ సుహుముహూర్తమున కళ్యాణము, మహా అన్నదానము సా. 04.00 గం.లకు ఉత్సవ మూర్తుల ఊరేగింపు ( గ్రామోత్సవము ). వార్షికోత్సవాలు ముగుస్తాయని దేవాదాయ శాఖ కార్యనిర్మాణాధికారి వేణుగోపాల చార్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నా.

## చిన్నారిని ఆశీర్వదించిన మేకల మల్లిబాబు



__కారేపల్లి, జూన్ 7,, ప్రభాతవార్త :__

కారేపల్లి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయిన చంద్రశేఖర్ సుజాతల కూతురు మేఘన పుష్పాలంకరణ వేడుక కుమారుడు అనుదీప్ పంచ కట్టు వేడుక కార్యక్రమం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి ఆశిర్వదించారు. అక్కడకు విచ్చేసిన యాదవ కుల బంధువులును ఆప్యాయంగా పలకరించిన సందర్భంలో గొర్రెల స్కాం ప్రస్తావన గురించి మాట్లాడుతూ దీనిపై జిల్లా వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారుల అవగాహన సదస్సు ఏర్పాటు చేసి చర్చించాల్సిన అవసరం ఉన్నదని, త్వరలో దీనిపై కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల కోటి, ఇమ్మడి తిరుపతయ్య, కడారి ఉపేందర్, వడ్డే నాగేశ్వరరావు, పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్, లింగయ్య, బుచ్చిబాబు, తదితర యాదవ బంధువులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధం

### వారం రోజుల్లో బదిలీలు షురూ ...!

*సత్తుపల్లి, జూన్ 07, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజవకవర్గ పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులను బదిలీలు చేయడానికి సిద్ధం అయినట్లు అధికార పార్టీ వర్గాల నుండి అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వం మారినప్పుడల్లా ఆయా శాఖల అధికారులను బదిలీలు చేయడం సహజంగా జరుగుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు పూర్తయింది. సత్తుపల్లి నియోజవకర్గంలో ఇటీవల పోలీస్‌శాఖలోనే బదిలీలు జరగగా, మిగతా శాఖల అధికారులను బదిలీలు చేయడానికి వరుస ఎన్నికలు రావడంతో బదిలీల ప్రక్రియ డివిజన్‌లో నిలిచిపోయిందిన పార్టీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నిక పూర్తవడంతో ఎన్నికల కోడ్ ముగియడంతో ఈ బధిలీలపై అధికార పార్టీ వర్గాలు దృష్టి సారించినట్లు ప్రచారం జరుగుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గరి నుండి డివిజన్ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలలో కింది స్థాయి సిబ్బంది నుండి పై స్థాయి అధికారుల వరకు ఏళ్ల తరబడి ఇక్కడే తిష్టవేసి విధులు నిర్వహిస్తున్న వారు పెద్ద సంఖ్యలో ఉన్న వారు పెద్ద సంఖ్యలోనే ఉన్నారని పార్టీ వర్గాలు గుర్తించాయి. పోలీస్ శాఖ మినహా, మిగతా అన్ని శాఖలకు చెందిన ఉద్యోగులలో గత ప్రభుత్వ హయాంలో వచ్చిన వారే వీరంతా. తమ విధానాలు మార్చుకోకుండా గత పాలకుల విధానాలకే తొత్తులుగా వ్యహరిస్తున్నారని అధికార పార్టీల వర్గాల వారు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ దగ్గర గగ్గోలు పెడుతున్నట్లు తెలిసింది. దీనికి తోడు ఇటీవల సత్తుపల్లి నియోజకవర్గంలో మట్టి మాఫియా ముఠా రెచ్చిపోతున్నారని, దీని వెనుక స్థానిక ఎమ్మెల్యే అండ దండలున్నాయని కొందరు అధికారులు ఉన్నతాధికారులకు రహస్య నివేధిక ఇవ్వడంతో ఇది కాస్త లీక్ అవడంతో స్థానిక ఎమ్మెల్యే వర్గీయుల్లో తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తుంది. ఈ విషయం కాస్త ఇటీవల సత్తుపల్లి వచ్చిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరరావు దృష్టికి స్వయంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తీసుకెళ్లడంతో మంత్రి తుమ్మల సైతం రాజకీయాల్లో ఇవన్నీ సహజమని సంయనం పాటించాలని సూచిచడం జరిగింది. అధికారుల నివేధిక, మాఫియా ముఠా ఇవన్నీ ప్రచారాలు ఎమెల్యే వర్గీయులను తీవ్ర అసహనానికి గురి చేసింది. ఎన్నికల కోడ్ ఎప్పుడు ముగుస్తుందోనని ఎదురు చూస్తూ వచ్చారు.

***నీటి పారుదలశాఖలో దీర్ఘకాలం :-***

సత్తుపల్లి డివిజన్ పరిధిలోనే కాకుండా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏ ప్రభుత్వశాఖలో సుదీర్ఘకాలం పని చేయనివారు నీటిపారుదలశాఖలో దాదాపు 20 సంవత్సరాలుగా కార్యాలయాల్లో మరియు ఫీల్డ్‌లో పని చేసే వారు ఉన్నారని, ఆశాఖపై అధికార పార్టీ వర్గీయులు ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిసింది. ఏ ప్రభుత్వాలు వచ్చినా ఈ శాఖలో పని చేసే ఆఫీస్ సిబ్బంది కానీ, జేఈ స్థాయి సీఈ స్థాయి అధికారి వరకు బధిలీలు జరిగినా రాజకీయ పైరవీలతో ఇదే జిల్లాలో తిష్టవేసి సుదీర్ఘకాలం నుండి విధులు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ తీరుపై అధికార పార్టీ వర్గాలే కాకుండా ఆశాఖ సిబ్బందిలో కూడా ప్రచారం జరుగుతంది. ఈ శాఖలో డివిజన్ వ్యాప్తంగా ఆపీస్ సిబ్బందే కాకుండా జేఈ స్థాయి అధికారి నుండి ఎస్ఇ స్థాయి అధికారి వరకు ప్రక్షాళన దిశగా రంగం సిద్దమైనట్లు ప్రచారం జరుగుతుంది. ఎన్నికల కోడ్ ముగియడంతో అధికారుల ప్రక్షాళన వారం రోజుల్లో పూర్తి అయ్యే సూచనలున్నట్లు సమాచారం .




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి పనులు పరిశీలించి సింగరేణి జీఎం

*సత్తుపల్లి, జూన్ 07, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో జగన్నాథపురం గ్రామం మరియు భూములు సర్వం కోల్పోగా సింగరేణి సంస్థ చెరుకుపల్లి సమీపంలో పునరావాసం కింద గృహాలు నిర్మించడం జరిగింది. అదే ప్రాంతంలో ప్రాథమిక పాఠశాల మరియు చర్చి, కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ భవనం పనుల తీరును కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్ఇ సివిల్ ఇంజనీర్ రవి కుమార్‌ను జీఎం ఆదేశించారు. అదే విధంగా జీఎం క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులతో ఇటీవల కిష్టారం ఓసీ సమీపంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన వాటిపై అధికారులతో జీఎం



షాలెం రాజు చర్చించారు. భవిష్యత్‌లో ఈ ప్రధాన రహదారిమీద ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు రక్షణ సూచికలు ఏర్పాటు చేయాలని, మరియు స్పీడ్ తగ్గించే రక్షణ పనులు, రోడ్డు అంచులు విధంగా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు జీఎం సూచించారు. ఆయన వెంట కిష్టారం ఓసీ ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, సివిల్ అధికారి ఎస్‌వి రవి కుమార్, వెల్ఫేర్ అధికారి సంధీప్ కుమార్ పాల్గొన్నారు.

## ఫిట్ సెక్రటరీగా రమేష్ ఏకగీవ్రంగా ఎన్నిక



*సత్తుపల్లి, జూన్ 07, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో శుక్రవారం సాయంత్రం జేవీఆర్ ఓసీ సీపీ కార్యదర్శి జి. నర్సింహారావు ఆధ్వర్యంలో ఫిట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ అండ్ పిసి ఫిట్ కార్యదర్శిగా కాటం రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధార భీమయ్య అధ్యక్షతన వహించగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి సెంట్రల్ సె క్రటరీ వంగా వెంకటేశ్వరరావు, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. వీరాస్వామి, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్, కేజీఎం అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి ఘట్టయ్య, సత్తుపల్లి అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్యప్రకాష్‌రాలు హాజరై జేవీఆర్ ఓసీలో వివిధ రకాల సమస్యలపై చర్చించారు. అనంతరం అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులు కాగితం వెంకటేశ్వర్లు, బి.శేఖర్, సిహెచ్‌పి ఫిట్‌కార్యదర్శి ప్రసాద్, సుశీల్ కుమార్, సుధాకర్, మైన్స్ కమిటీ సభ్యులు కంచి శ్రీనివాస్, వీరభద్రు, మోతీలాల్, బాలసుబ్రహ్మణ్యం, ఏఐటియసీ నాయకులు రెట్టాల సురేష్, శామంత్, అశోక్ కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి ప్రహల్లాద్‌ను కలిసి జేవీఆర్ ఓసీలోని సమస్యలను వివరించగా, పీవో సానుకూలంగా స్పందించారు.

## ఆస్తి తగాదాల్లో అన్నపై తమ్ముడి హత్యాయత్నం

*తల్లాడ, జూన్ 07, ప్రభాతవార్త*



వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాన్ని అమ్ముకోగా సోదరుడు నిరాకరించడంతో తమ్ముడు నీ అంతు చూస్తానని బెదిరించి రౌడిమూకలతో అన్నపై ఇనపరాడ్లతో దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. నేలవల్లి నరసింహారావు తో పాటు తన సోదరుడు తమ ఇంటి స్థలాన్ని వేరొకరికి విక్రయించగా అందులో తన సోదరుడు నిరాకరించడంతో గత కొన్ని రోజుల నుండి కుటుంబంలో వివాదాలు జరుగుతున్నాయి. వెంకటేశ్వరరావు ఎంతకి లొంగకపోగా ఆస్తిని విక్రయించేది లేదని కరాకండిగా చెప్పడంతో నరసింహారావు నీ అంతు చూస్తానని బెదిరించడంతో పాటు ఇల్లెందు నుండి రెండు కార్లలో కిరాయి సైన్యాన్ని తీసుకువచ్చి ఇంటిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న తల్లాడ ఎస్సై బి. కొండలరావు సిబ్బందితో హుటాహుటీన వెంకటాపురం చేరుకుని గాయాలతో ఉన్న వెంకటేశ్వరరావును 108లో ఖమ్మం తరలించారు. ఈ దాడిలో వెంకటేశ్వరరావు భార్యకు కూడా గాయాలైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా సీఐ సాగర్ పర్యవేక్షణలో ఎస్సై కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బిక్క ముఖంతో సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధులు

# -హుషారుగా హాజరైన అధికారులు

### మరో సమావేశం కూడా ఉంటుందని ఎంపిడిఓ వెల్లడి

*తల్లాడ, జూన్ 07, ప్రభాతవార్త*

ప్రతి మూడు నెలలకోసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఎంపిటిసిలు బిక్క ముఖంతో హాజరయ్యారు. ఎలక్షన్ కోడ్ ఉండటంతో మూడు నెలలకోసారి జరిగే సమావేశాలు కోడ్ ముగియగానే శుక్రవారం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన ఎంపిటిసిలు తమకు ఇదే చివరి సమావేశంగా భావించి బిక్క ముఖంతో హాజరు కాగా హాజరైన అధికారులు మాత్రం ఇక భవిష్యత్తులో ఎన్నికలయ్యే వరకు సమావేశాలు జరగవనే ఉద్దేశంతో అధికారులు మాత్రం హుషారుగా హాజరయ్యారు. ప్రతి సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారులను నిలబెట్టి ఆ పనులు ఏం చేశారు.. ఈ పని ఏమైందని..




మాట్లాడిన సంఘటనలు ఉండటంతో అధికారులు ఎంచెక్కా అరగంట ముందే సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి ఎంపిపి కోరుకుంటే మరో సమావేశం కూడా ఏర్పాటు చేయవచ్చని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలో జరగనున్న పనులను ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానించారు. హెల్త్ సెంటర్‌లలో మందుల కొరత ఉందని రుద్రాక్ష బ్రహ్మం ఆరోపించగా మందుల కొరత లేకుండా చేస్తామని మండల వైద్యాధికారి రత్నమనోహర్ తెలిపారు. తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నీటి నిల్వను తొలగించాలని ఎంపిటిసి దగ్గుల



రఘుపతిరెడ్డి ప్రస్తావించారు. బస్వాపురంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు తక్షణమే మరమ్మత్తులు చేయించాలని ఎంపిటిసి ఆదూరి వెంకటేశ్వరరావు ప్రస్తావించారు. రంగం బంజరలో గ్రామపంచాయితీలో వీధులలో మురుగునీటి చేత దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున తక్షణమే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి బానోత్ మోహన్ మాట్లాడారు. అంజనాపురంలో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్ మాట్లాడారు. తెలగవరంలో పారిశుద్ధ్య లోపాన్ని అరికట్టాలని ఎంపిటిసి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, పిఆర్ ఎఇ ఎం.అశోక్, ఎఇఓ ఆషా, ఎంఇఓ దామోదర్ ప్రసాద్, ఎంపిటిసిలు దగ్గుల రఘుపతిరెడ్డి, కొమ్మినేని ప్రభాకర్‌రావు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.65 లక్షలతో కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్‌లో అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



*కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్ లో సుమారు రూ.65 లక్షలు విలువచేసే 5 ఎంవిఏ సామర్థ్యం కలిగిన అదనపు నతన పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను శుక్రవారం అమర్చారు.అధిక లోడు నియంత్రణకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ ను వ్యవసాయ రంగానికి సరఫరా చేయడానికి, ఎటువంటి అంతరాయం లేకుండా కరెంటును వినియోగదారులకు అందించేందుకు ఈ ట్రాన్స్ఫార్మర్ ఎంతగానో దోహదపడుతుందని కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎన్‌పి డిఇ భద్ర పవర్, ఆపరేషన్ డీఈ రామారావు, కొత్త లింగాల ఏడిఈ వైవి ఆనంద్ కుమార్, చీమలపాడు ఏఈ,కె.రామకృష్ణ, రాము, కాంట్రాక్ట్ వర్కర్స్, కొత్త లింగాల సిబ్బంది పాల్గొని అట్టి ట్రాన్స్ఫార్మర్ను అమర్చడం జరిగింది.కాగా నూతన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయడం పట్ల మండల విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ట్రాన్స్కో అధికారులకు కృతజ్ఞతలు తెలపారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల హస్తం శ్రేణులు హర్షం



*కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*
ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కోలాహలంగా సంబరాలు నిర్వహించారు.గ్రామంలో బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలవడంతో నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.పట్టభద్రుల సమస్యలు సైతం పరిష్కారం అవుతాయని అన్నారు.తీన్మార్ మల్లన్నను గెలిపించిన పట్టభద్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లింగాలలో రోడ్డు పనులు ప్రారంభం



*కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో డొంక రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్ట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోటకూరి శ్రీనివాస్, నల్లమోతు వెంకట నరసయ్య,చెరుకుమల్ల బుచ్చయ్య, తుమ్మలపల్లి చిన్న వీరయ్య,ఎడ్లపల్లి బాబు, కమటం వెంకటేశ్వర్లు, పండగ కోటి, ఉండాడి రాములు, రాయల విజయ్‌బాబు, రాయలకోటయ్య, ఎరుకల రమేష్, కొనకంచి నాగేశ్వరరావు, దేశ గాని శ్రీను, రామ్మూర్తి, కట్ట వీరయ్య, పర్స నాగేశ్వరరావు, గరిదాసు సీతయ్య, పండగ వెంకన్న,తులసి మొగ్గ నాగేశ్వరావు, జక్కా రవి,కోడిమల్ల కోటయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## భైరవునిపల్లిలో వివాహిత మహిళ దారణహత్య

*నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*



భైరవునిపల్లి గ్రామంకు చెందిన గూడ సైదమ్మ (48) అనే వివాహిత మహిళను అదే గ్రామంకు చెందిన శ్రీను అనే వ్యక్తి శుక్రవారం రాత్రి కత్తితో ధారుణంగా పొడిచి హత్య చేసాడు. వివాహేతర సంభందమే ఈ ధారుణానికి కారణమై ఉంటుందని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. మృతురాలు సైదమ్మ గత కొంతకాలంగా భర్తతో విడిపోయి భైరవునిపల్లి గ్రామంలోని తల్లిదండ్రుల ఇంటి వద్ద ఉంటుందని వారు చెప్పారు. మృతురాలుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతురాలు సైదమ్మ మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్దానిక పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



*కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*
విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్న కిరణ్ కోరారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ వీధుల్లో శుక్రవారం ర్యాలీ



నిర్వహించారు.ఇంటింటా ప్రచారం కూడా నిర్వహించారు.బడి ఈడు కలిగిన పిల్లలందరిని బడిలో చేర్పించాలని, బడి మానివేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించాలని కోరారు.పిల్లలు బడిలో ఉండాలని పెద్దలు పనిలో ఉండాలని గుర్తు చేశారు.బడిబాట కార్యక్రమంను పిల్లలు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం ఏ.శైల, ఉపాధ్యాయులు, అంగన్వాడి టిచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*
డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ చిన్నారులను ఆశీర్వదించారు.కారేపల్లి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయిన చంద్రశేఖర్ సుజాతల కూతురు చి.మేఘన కు పుష్పాలంకరణ వేడుక, కుమారుడు చి.అనుదీప్ కు పంచ కట్టు వేడుక కార్యక్రమం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వైభవంగా శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అక్కడకు విచ్చేసిన యాదవ కుల బంధులవులును ఆప్యాంగా పలకరించిన సందర్భంలో గొర్రెల స్కాం ప్రస్తావన గురించి మాట్లాడుతూ దీనిపై జిల్లా వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారుల అవగాహన సదస్సు ఏర్పాటు చేసి చర్చించాల్సి న అవసరం ఉన్నదని, త్వరలో దీనిపై కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈర్ల కోటి, ఇమ్మడి తిరుపతయ్య, కడారి ఉపేందర్, వడ్డే నాగేశ్వరరావు, పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్, లింగయ్య బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలు



*నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోన్నాయని ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు తీవ్రంగా ధ్వజమెత్తారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ కార్పోరేట్ సంస్దలకు అనుకూలమైన కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్దలను బహుళ జాతి కంపెనీలకు కారుచౌకగా అప్పగిస్తోన్నారని ఆయన విమర్శించారు. ఇటువంటి ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వాల చర్యలను నిరసిస్తూ ఐఎఫ్‌టియు అనేక పోరాటాలు చేస్తోందని ఆయన చెప్పారు. సంఘంను బలోపేతం చేసేందుకు గాను ఈ నెల 8వ తేదీన పాలేరులో ఐఎఫ్‌టియు అనుబంధ భారత కార్మిక సంఘాల సమైఖ్య రెండవ మహసభను జరుపనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మహసభ ప్రారంభోపన్యాసకులుగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ మహసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు గోసు పుల్లయ్య, శీలం లెనిన్, ఎడవల్లి ఉపేందర్, బిక్షం, గురవయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తకొత్తూరు సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ బంద్

*నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*



ఈ నెల 8వ తేదీన కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాతకొత్తూరు, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, అనంతనగర్, కొరట్లగూడెం గ్రామాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్‌శాఖ ఏఇ కే.రామారావు శుక్రవారం స్దానిక విలేకరులకు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల దృషా ్ట్య విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే, నేలకొండపల్లి గ్రామం పరిధిలో విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.



# గ్రూప్1 పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- జిల్లా వ్యాప్తంగా 21 సెంటర్లలో 8871 మంది అభ్యర్థులు**

**- నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి నో ఎంట్రీ**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జూన్ 7 – ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున అన్ని రకాల భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాల్లో మొతనతం 8871 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని అన్నారరు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భదత్రా పరమైన, ఇతర శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవరు కూడా పరీక్ష కేంద్రం పరిసరాల్లో ఉండటానికి వీలు లేదని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్సు షాపులు,



ఇంటర్నెట్ షాపులు తెరిచి ఉంచరాదని, బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థులకు అనుమతించడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్ వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.

1. పరీక్ష రోజు ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతంది. ఖచ్చితంగా 10 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుంది.
2. పది గంటల తర్వాత ఆలస్యంగా వచ్చినా ఎవరినీ అనుమతించడం జరగదు.
3. పరీక్షకు వచ్చిన అభ్యర్థులు హాల్‌టిక్కెట్ మీద ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి
4. అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్‌కార్డు, ఏదైనా ఒక గుర్తింపు కార్డు తప్పనిసరిగా తేవాలి.
5. హాల్ టిక్కెట్‌లో ఫోటో సరిగా లేకపోతే 3 కలర్ ఫోటోలు తీసుకొని హాల్ టిక్కెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావాల్సి ఉంటుంది.
6. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని ముందస్తుగా చూసుకుంటే పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన ఉండదు.
7. పరీక్ష రాయడానికి బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారు.
8. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్‌లు, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్ లాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను అనుమతించరు.
9. పరీక్ష పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎవరినీ బయటకు పంపడం జరగదు.
10. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# రాజీమార్గ సమాజంలో శాంతి సామరస్యాలను పెంచాలి

**ఖమ్మంలీగల్, జూన్ 7, ప్రభాతవార్త:** లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీమార్గంలో పరిష్కరించినట్లయితే అది సమాజంలో శాంతి సామరస్యాలను పెంచే విధంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. శుక్రవారం సాయంత్రం న్యాయమూర్తి జ్యూడిషయల్ అధికారులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో లోక్ అదాలత్ పరిష్కార ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీపడదగిన క్రిమినల్ కేసులలో ఇరుపక్షాల వారు సామరస్య పూర్వకంగా రాజీపడితే అది వారి మద్య సుహృద్భావ వాతవరణానికి నాంది అయి చివరికి సమాజంలో శాంతిభద్రతలు పరిడవిల్లుతాయని అన్నారు. లోక్ అదాలత్ ప్రక్రియను అనుసరించేటప్పుడు ఆయా విషయాలపై సుప్రీంకోర్టు వివిధ హైకోర్టులు ఇచ్చిన తీర్పులను దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కెవి.చంద్రశేఖరరావు, కె.దీప, బి.రజిని, వై.బిందుప్రియ, వి.మాధవి, ప్రాసిక్యూటింగ్ అధికారులు కృష్ణమోహన్, నరసయ్య, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**– జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించనున్న జిల్లా జడ్జి –**

జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం ఉదయం 10గంటలకు న్యాయసేవసదన్‌లో జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ ప్రారంభించనున్నారు. బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావుతో సహా న్యాయవాదులు కార్యక్రమంలో పాల్గొననున్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికిగాను ఖమ్మంలో ఏడు లోక్ అదాలత్ బెంచిలను ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాద నష్టపరిహార కేసులను మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి అద్యక్షతన గల లోక్ అదాలత్ పరిష్కరించనున్నది. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులకు సంబంధించిన సివిల్ కేసులను అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులకు సంబంధించిన సివిల్ కేసులను అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.కల్పన పరిష్కరించనున్నారు. రాజిపడదగిన క్రిమినల్ కేసులను ఆయా మెజిస్ట్రేట్‌లు పరిష్కరించనున్నారు.

# గురుకుల విద్యార్థినిలు అత్యుత్తమ మార్కులు సంపాదించడం పట్ల పీవో హర్షం

**భద్రాచలం, ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుం బడుతున్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకల డిగ్రీ కళాశాల (బాలికలు) కొత్తగూడెంలో చదివిన విద్యార్థినిలు అత్యుత్తమ ర్యాంకులతో ఐఐఎం, ఐఐటీలో సీట్లు సంపాదించి తోటి విద్యార్థినిలకు విద్య పట్ల మక్కువ కలిగించి వారిలో స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకులుగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో కరకగూడెం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ప్రవళిక, సీఏటీ -ఎంబీఏ, కోర్సులో 66.44 శాతం సాధించి కలకత్తాలో సీటు సంపాదించిందని, బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన బానోత్ స్వాతి, ఐఐటీ జేఏఎం -పీజీ గణితంలో 1449 ర్యాంకు సంపాదించి మద్రాసులో సీటు సంపాదించిందని, పినపాక మండలం అమరవరం గ్రామానికి చెందిన వజ్ర మానస, ఐఐటీ జేఏఎం - పీజీ ఫిజిక్స్‌లో 5042 ర్యాంకు సాధించి, జోద్‌పూర్‌లో సీటు సంపాదించిందని ఆయన అన్నారు. డిగ్రీ కోర్సులో అత్యుత్తమ మార్కులతో పాసై ర్యాంకులు సాధించి కళాశాలకు, వారి గ్రామానికి, తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకుని రావడం చాలా సంతోషమని, ఈ విద్యార్థినిలను ఆదర్శంగా తీసుకుని తోటి విద్యార్థినిలు కూడా అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. మంచి ర్యాకులు సాధించిన బాలికలలకు కళాశాల ప్రిన్సిపల్, తలిన్లదండ్రుల సమక్షంలో ప్రోత్సాహక బహుమతులు అందించి ఈ విద్యార్థినిలపై చదువులు



చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేస్తానని అన్నారు. సీఏటీ -ఎంబీఏ కోర్సులో 66.44 శాతం సాధించిన ప్రవళికకు లాప్టాప్ అందిస్తానని తెలుపుతూ, కళాశాల అధ్యాపకులకు, విద్యార్థినిలకు అభినందిసూ ఐఐటీలో కూడా మంచి ర్యాంకులు సాదించి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని ఆయన వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఆర్సీవో వెంకటేశ్వరరాజు, కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, అధ్యాపకులు అనురాధ, సునీత, కృష్ణ, స్పందన, విద్యార్థినల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్7 – ప్రభాతవార్త:** గ్రూప్1 ప్రిలీమ్స్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనలకు మేరకు పరీక్షలో తొలిసారి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈనెల 9న ఉదయం 10.30 నుంచి 1గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులను 9 నుంచి 10గంటల వరకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించి తరువాత ప్రధాన గేట్లను మూసివేస్తారన్నారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 8875 మంది అభ్యర్థులు పరీక్షను రాయడానికి 21పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించమన్నారు. అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రం చిరునామ, వివరాలను తెలుసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలను కల్పించినట్లు ప్రకటనలో తెలిపారు.

# అబూజ్ మడ్‌లో మావోయిస్టుల హల్ చల్

**-ఇరకబట్టీ బేస్ క్యాంపు మెరుపు దాడి**

**-తిప్పికొట్టిన భద్రతా బలగాలు**

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్ ఘఢ్‌లోని అబూజ్ మడ్ అటవి ప్రాంతంలో ఇరక బట్టిలో నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంపుపై శుక్రవారం మావోయిస్టులు మెరుపుదాడి చేసారు. మావోయిస్టుల డెన్‌లో బేస్ క్యాంపు నిర్మాణం చేపడితే తమ ఉణికికే ప్రమాదం వాటిల్ల అవకాశం ఉండటంతో ఈ దాడికి పాల్పడ్డారు. బేస్ క్యాంపుపై ఒక్క సారిగా రాకెట్ లాంఛర్లతో విరుచుపట్టారు. మావోయిస్టుల దాడి నుండి తేరుకున్న భద్రతా బలగాలు ఎదురు కాల్పులకు దిగారు. ఇరువురి మధ్య కొద్ది సేపు కాల్పులు చోటు చేసుకున్నారు. కాల్పులు జరుపుతూ మావోలు సమీపంలోని అడవిలోకి వెళ్లిపోయారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

